ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు


SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 114 శనివారం 11 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 114 Saturday 11 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## ‘దేవుడే నన్ను పంపాడు’

- కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి
- ‘దేవుడే నన్ను పంపాడు’ అంటూ భావోద్వేగం
- ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన జీవన్ రెడ్డి
- సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్ తదితరులు
- ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాల్సిన అవసరం ఉందన్న జీవన్ రెడ్డి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 10 :** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఈరోజు కలిశారు. కేసీఆర్ ఆయనను సాదరంగా ఆహ్వానించి, ఆలింగనం చేసుకుని, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డితో పాటు ఆయన కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కూడా ఆయనతో పాటు ఉన్నారు.పాత మిత్రులు కలవడంతో అక్కడ ఎంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది. కేసీఆర్‌ను చూడగానే జీవన్ రెడ్డి ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. “అన్నా.. నన్ను దేవుడే మీ దగ్గరికి పంపాడు, మీతో కలిసి పనిచేయమని కోరాడు“ అంటూ తన మనసులోని మాటను పంచుకున్నారు. తెలంగాణకు నష్టం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేయాల్సిన అవసరం ఉందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. చాలా కాలం తర్వాత ఇన్నాళ్లకు కలిసి పనిచేసే అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు, ఎర్రవెల్లికి చేరుకున్న జీవన్ రెడ్డికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ - మిగతా 2 లో

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

- పెరిగిన కరవు భత్యం
- తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ పెంపు
- 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరిన కరవు భత్యం
- జనవరి 2026 నుంచి అమల్లోకి రానున్న పెంపు
- సంస్థపై నెలకు రూ.2.82 కోట్ల అదనపు ఆర్థిక భారం
- 38 వేల మందికి పైగా సిబ్బందికి ప్రయోజనం



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 10 :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది.డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ - మిగతా 2 లో

## ముఖ్యమంత్రిపై కవిత ఘాటు విమర్శలు




- గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు
- జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందన్న కవిత
- ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో రేవంత్ కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ఆరోపణ

## రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు



- కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ డీజీపీ
- లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి నేత కేశాలు
- ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారన్న డీజేపీ
- తెలంగాణలో నలుగురు మావోయిస్టులు మాత్రమే మిగిలిపోయారని వెల్లడి
- వారు కూడా లొంగిపోవాలని పిలుపు

**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 10 :** తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు - మిగతా 2 లో

## భారతీయుల ఇళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల బంగారం

- అసోచామ్ ఆసక్తికర నివేదిక
- భారతీయ కుటుంబాల వద్ద 5 ట్రిలియన్ డాలర్ల విలువైన బంగారం
- ప్రపంచంలోని టాప్ 10 సెంట్రల్ బ్యాంకుల మొత్తం నిల్వల కంటే ఇది అధికం
- ఈ బంగారాన్ని ఆర్థిక వ్యవస్థలోకి తెస్తే జీడీపీ 40 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం
- అధికారిక నిల్వల కంటే ఇళ్లలో ఉన్న బంగారమే కొన్ని రెట్లు ఎక్కువని వెల్లడి




## యూపీలో పడవ బోల్తా... 10 మంది మృతి

- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి
- మధురలోని యమునా నదిలో పడవ బోల్తా
- ప్రమాదంలో 10 మంది యాత్రికులు మృతి
- 14 మందిని కాపాడిన సహాయక బృందాలు
- గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు




## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ కుమార్ ప్రమాణం

- రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్
- త్వరలో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని వెల్లడి
- నాలుగు చట్టసభల్లో పనిచేసిన నేతగా అరుదైన రికార్డు
- ఇటీవల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన నితీశ్




## ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు
- విశాఖలో ఐటీ, డేటా సెంటర్లు, కుప్పంలో లిథియం బ్యాటరీ, సత్యసాయి జిల్లాలో సెమీకండక్టర్ పరిశ్రమలు
- అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు, దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ దిశగా అడుగులు
- ప్రైవేట్ యూనివర్సిటీల చట్ట సవరణ, కొత్త జోనల్ విధానానికి క్యాబినెట్ ఆమోద ముద్ర



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 10 :** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భారీ అడుగులు వేసింది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. సుమారు రూ.39,436 కోట్ల విలువైన పారిశ్రామిక పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. నేటి క్యాబినెట్ - మిగతా 2 లో

## క్రిమినల్‌తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి



- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంత్రులకు సీఎం దిశానిర్దేశం
- కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరం
- ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసే కుట్రలను నిత్యం తిప్పికొట్టాలి
- కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక వివిధ అంశాలపై మంత్రులతో చర్చించిన సీఎం చంద్రబాబు

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 10 :** కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరమని సీఎం చంద్రబాబు అన్నారు. నేరగాళ్లతో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక ఇతర అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు.రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం దాదాపు 3గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు - మిగతా 2 లో

# అమరావతిలో క్వాంటం నవశకం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏప్రిల్ 14న దేశంలోనే తొలి టెస్ట్ ఫెసిలిటీని ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం టెస్టింగ్ కేంద్రం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభోత్సవం
- మేధా టవర్స్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1Q, 1S ఫెసిలిటీల ఏర్పాటు
- క్వాంటం హార్డ్‌వేర్ తయారీ, పరిశోధనలకు కేంద్రంగా అమరావతి
- అత్యాధునిక సాంకేతికతతో గ్లోబల్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే ప్రణాళిక




**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 10 :** ప్రపంచ సాంకేతిక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా రాజధాని అమరావతికి కీలక స్థానం కల్పించే దిశగా మరో చరిత్రాత్మక అడుగు పడుతోంది. నవశకం టెక్నాలజీ అయిన క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన స్వదేశీ క్వాంటం టెస్టింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ 14న ప్రారంభించనున్నారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఈ ఫెసిలిటీ అందుబాటులోకి రావడంతో, దేశంలో క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ కేంద్రాన్ని కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవనుంది.గన్నవరంలోని మేధా టవర్స్‌లో ‘అమరావతి 1Q‘ పేరుతో, రాజధాని పరిధిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ‘అమరావతి 1Q‘ పేరుతో రెండు అత్యాధునిక క్వాంటం టెస్ట్ బెడ్స్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యంగా ఎస్ఆర్ఎం వర్సిటీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీని విద్యార్థులు, పరిశోధకుల కోసం ‘ఓపెన్ యాక్సెస్‘ ప్రాతిపదికన అందుబాటులో ఉంచనున్నారు. దీని ద్వారా వారు క్వాంటం కంప్యూటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, పరిశోధనలు చేసేందుకు వీలు కలుగుతుంది. మూడు దశాబ్దాల క్రితం ఐటీ విప్లవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన చంద్రబాబు, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీతో ఏపీ భవిష్యత్తుకు - మిగతా 2 లో

# సంపాదకీయం

## 'తాత్కాలిక సంధి' దశ!



నలభై రోజులుగా ఇరాన్ పౌరుల్ని భీతావహుల్ని చేస్తూ, ప్రపంచాన్ని సైతం అల్లకల్లోల పరుస్తున్న యుద్ధం తాత్కాలికంగా నిలిచింది. రెండు వారాలపాటు కాల్పుల విరమణ పాటించటానికి అమెరికా, ఇరాన్‌లు అంగీకరించటంతోపాటు దాన్ని పూర్తిస్థాయి విరమణగా మార్చటానికి వీలుగా పరస్పరం చర్చించుకోవాలని నిర్ణయించాయి. పాకిస్తాన్ దౌత్యం వల్లే అంతా సాధ్యపడినట్టు కనిపిస్తున్నా ఇరాన్‌ను బలంగా ప్రభావితం చేయగల చైనా జోక్యమే ఫలించిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాటలు చూస్తే అర్థమవుతుంది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఇరుపక్షాల మధ్యా శుక్రవారం జరగబోయే చర్చల ఫలితం ఎలా ఉండబోతుందో అంచనా వేయటం అంత సులభం కాదు. ఎందుకంటే, చర్చలకు ప్రాతిపదికగా అమెరికా విడుదల చేసిన 15 అంశాలకూ, ఇరాన్ ప్రతిపాదిస్తున్న 10 అంశాలకూ మధ్య చాలా విషయాల్లో పొసగటం లేదు. భూమిలో పాతిపెట్టిన 60 శాతం శుద్ధిచేసిన 440.9 గ్రాముల యురేనియంను ఇరాన్ తవ్వి తీయాల్సిందేనని అమెరికా కోరుతుండగా, ఆ విషయంలో రాజీపడబోమంటున్నది ఇరాన్. తమపై ఇన్నేళ్లుగా విధిస్తూవచ్చిన మౌలిక ఆంక్షలనూ, సెకండరీ ఆంక్షలనూ ఎత్తి వేయాలనీ, పశ్చిమాసియా నుంచి అమెరికా సేనలు వైదొలగాలనీ, స్తంభింపజేసిన తమ ఆస్తుల్ని వెనక్కివ్వాలనీ, శాంతి ఒప్పందానికి భద్రతామండలి గ్యారెంటీ ఉండాలనీ ఇరాన్ కోరుతోంది. కాల్పుల విరమణలో లెబనాన్‌పై దాడుల్ని నిలిపేయటం భాగమని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెబుతుండగా, అమెరికా తాజా వైఖరిని అంగీక రిస్తూనే ఇజ్రాయెల్ ఆ దాడులు ఆగబోవంటున్నది. రెండుపక్షాల మధ్య అభిప్రాయ భేదాలు రావటం, అవి ఘర్షణలకు దారితీయటం అసాధారణమేమీ కాదు. ఆ ఘర్షణలు తెచ్చే తీవ్ర ఉద్రిక్తతల వల్ల సంధి కుదరటం ఓ పట్టాన సాధ్యపడదు. కాల్పుల విరమణ ప్రకటన వెలువడి ఏడెనిమిది గంటలు గడిచినా పశ్చిమాసియాలో క్షిపణి దాడులు, బాంబుల మోతలు ఆగకపోవటం ఇందుకు తార్కాణం. కొన్ని దేశాలు మధ్యవర్తి పాత్ర పోషిస్తేనే, ఘర్షణల్లోని నిరర్థకతను వైరి దేశాలకు గుర్తుచేసి ఒప్పిస్తేనే ఆ దిశగా అడుగులు పడతాయి. కానీ ఈసారి అందుకు భిన్నంగా జరిగింది. పెను మారణహోమాన్ని సృష్టిస్తాననీ, ఇరాన్ నాగరికత మొత్తాన్ని తుడిచిపెట్టేస్తాననీ ట్రంప్ చేసిన హెచ్చరిక చర్చలకు దారులు పరిచింది. యుద్ధనేరాల్లో అగ్రభాగాన ఉండే 'మారణహోమం' బెదిరింపు చర్చల సాధనంగా మారటం అత్యంత ప్రమాదకర పరిణామం. ఇవాళ ఇరాన్‌కి ఎదురైన పరిస్థితే రేపన్నరోజు వేరే దేశాలకూ ఎదురుకావొచ్చు. తాను వేరే దేశాధ్యక్షుణ్ణి అపహరించవచ్చు... కానీ ఇరాన్ మాత్రం ఆత్మరక్షణకు ఎలాంటి చర్యలూ తీసుకోకూడదన్నది ట్రంప్ నీతి. అమెరికాతో దాదాపు సమవుజ్జీలుగా ఉండి కూడా చైనా, రష్యాలు అమెరికా వైఖరిని నిర్ద్వంద్వంగా ఖండించలేకపోయాయి. భద్రతా మండలిలో ఒత్తిడి చేయలేకపోయాయి. ఉక్రెయిన్ చేస్తున్న దాడులకు అమెరికా సాయం చేస్తున్నది గనుక తాము ఇరాన్‌కు సహకరిస్తున్నామని మాత్రం రష్యా చెప్పింది. బాధిత దేశంగా తనను తాను చిత్రించుకుంటూ రెండేళ్ల పాటు గాజాను ఇజ్రాయెల్ వల్లకాడు చేస్తున్నా నోరు మెదపని దేశాలు... ఇరాన్ విషయంలోనూ మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయాయి. అన్ని మర్యాదలూ మంటగలిపి, మతి చలించినట్టు ప్రవర్తిస్తున్న ట్రంప్ ఇరాన్‌పై అణ్వస్త్ర దాడికి తెగబడతారన్న భయంతోనే చివరి నిమిషంలో చైనా కదిలింది. అది నచ్చజెప్పనట్టయితే ఇరాన్ అంగుళమైనా వెనక్కి తగ్గేది కాదు. కాల్పుల విరమణ కోసం ఇరాన్ తమను ప్రాథేయపడిందని అమెరికా యుద్ధశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ స్వోత్కర్షకు పోతున్నారు. ట్రంప్ ఇరాన్ విషయంలో చాలా అసహనంగా ఉన్నారని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అంటున్నారు. కానీ ట్రిగ్గర్‌పైన వేళ్లతోనే ఈ ఒడంబడికకు సిద్ధపడ్డామనీ, శత్రువు వైపు చిన్న పొరపాటు జరిగినా సర్వశక్తులూ ఒడ్డి ప్రతిఘటిస్తామనీ ఇరాన్ ప్రకటించింది. కనుక ఈ స్వల్పకాల శాంతిపై ఎవరూ భరోసా పెట్టుకోనవసరం లేదు. ఏ క్షణంలోనైనా అది నీటి బుడగలా మటుమాయం కావొచ్చు. ఇంటా బయటా పెద్ద వినాశకారిగా పరిణమించిన ట్రంప్‌ను అభిశంసన ద్వారా అమెరికా సాగనంపే వరకూ శాంతి, సంధి వంటివి క్షణభంగురాలు!

## లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

**మొదటిపేజీ తరువాయి -** ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 'దేవుడే నన్ను పంపాడు'

**మొదటిపేజీ తరువాయి -** కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఘనస్వాగతం పలికారు.

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి -** బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు.సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.

## ముఖ్యమంత్రిపై కవిత ఘాటు విమర్శలు

**మొదటిపేజీ తరువాయి -** హైదరాబాద్ నగరాభివృద్ధి ముసుగులో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని, అయితే ఆ నిధులను నగర అభివృద్ధికి వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రే ఉన్నారని గుర్తు చేస్తూ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు.ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో నిబంధనలను తుంగలో తొక్కారని కవిత ఆరోపించారు. గతంలో నామినేషన్ పద్ధతిలో జరిగిన పనుల కంటే, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 1,140 కోట్ల రూపాయల కాంట్రాక్టులను అదే పద్ధతిలో అప్పగించారని, ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టి, కేవలం అవినీతి కోసమే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో సరికొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. జీహెచ్ఎంసీ పాలన ప్రస్తుతం 'గుంపు మేస్త్రి' చేతుల్లో చిక్కి మహా అవినీతికి నిలయంగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గతంలో సిట్ వేయించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు అదే కాంట్రాక్టును ఎలా కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

# అమరావతిలో క్వాంటం నవశకం

**మొదటిపేజీ తరువాయి –** బలమైన పునాదులు వేస్తున్నారు.

**హార్డ్‌వేర్ తయారీకి కేంద్రంగా అమరావతి**

కేవలం సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్స్‌కే పరిమితం కాకుండా క్వాంటం కంప్యూటర్ల హార్డ్‌వేర్ తయారీలోనూ స్వయం సమృద్ధి సాధించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. ఈ ఆశయ సాధనలో భాగంగానే అమరావతిలో ఈ టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటు చేశారు. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసే ఈ కేంద్రాల్లో, క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను పరీక్షించి, సర్టిఫికేషన్ ఇస్తారు. ఇటీవలే 30కి పైగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ సంస్థలతో సీఎం సమావేశమై, అమరావతిని దేశ క్వాంటం హార్డ్‌వేర్ నెట్‌వర్క్‌కు యాంకర్ నోడ్‌గా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. క్రయోజెనిక్స్, ప్రెసిషన్ ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో స్వదేశీ ఉపకరణాల తయారీకి ఈ కేంద్రం ఊతమివ్వనుంది.



**గ్లోబల్ హబ్‌గా క్వాంటం వ్యాలీ**

అమరావతిని ప్రపంచంలోని మొదటి 5 క్వాంటం హబ్‌లలో ఒకటిగా నిలపాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దండరాయునిపాలెంలో 50 ఎకరాల్లో 'అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ)'ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం భాగస్వామ్యంతో 133 క్యూబిట్ సామర్థ్యమున్న శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుంది. టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్నాయి. నూతన ఔషధాల ఆవిష్కరణ, వాతావరణ అంచనాలు, సెమీ కండక్టర్ల డిజైన్, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో కీలక పరిశోధనలకు ఈ కేంద్రం వేదిక కానుంది. ఇప్పటికే 80కి పైగా అంతర్జాతీయ సంస్థలు, వర్సిటీలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. క్వాంటం నైపుణ్యాల కల్పనలో భాగంగా ఐదేళ్లలో 45 లక్షల మంది నిపుణులను తయారు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది.

## క్రిమినల్‌తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి -**

అంశాలపై చర్చించారు. జలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి 4 కార్యక్రమాల్లోనైనా పాల్గొనాలని సూచించారు.కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకం కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

**బెదిరింపు రాజకీయాలను ధీటుగా తిప్పికొట్టాలి :** ఈ సందర్భంగా కరుడుగట్టిన నేరస్థుడితో రాజకీయాలు ప్రమాదకరమన్న సీఎం అన్నారు. క్రిమినల్‌తో రాజకీయాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేసే క్రిమినల్ కుట్రలను మంత్రులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ తిప్పికొట్టాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు చెప్తూ వారిని చైతన్య పరచాలన్నారు. బెదిరింపు రాజకీయాలను ధీటుగా తిప్పికొట్టాలని ఆదేశించారు.

**కార్యదర్శుల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తి :** అంతకు ముందు కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. క్యాబినెట్ భేటీ ప్రారంభమైనా, అజెండా తమకు రాలేదని సీఎం వద్ద మంత్రి మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని క్యాబినెట్‌కు వచ్చే వీలు ఉండేదని అన్నారు. దీనిపై స్పందించిన సీఎం కార్యదర్శుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు మరింత ఉపసయోగపడాల్సిందిపోయి రాను రానూ మరింత సంక్లిష్టంగా మారుతున్నాయని అధికారుల తీరును చంద్రబాబు తప్పుబట్టారు.

**డీమ్డ్ యూనివర్సిటీలను ఎక్కువ ప్రొమోట్ చేయాలి :**

గతంలో కార్యదర్శులు సబ్జెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రొమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలకు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ, ఎక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని అన్నారు.

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలు

**మొదటిపేజీ తరువాయి -** సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**విశాఖపై ప్రత్యేక దృష్టి.. ఐటీ, డేటా సెంటర్ల హబ్**

రాష్ట్ర క్యాబినెట్ విశాఖపట్నంను ఐటీ, డేటా సెంటర్ల హబ్‌గా మార్చేందుకు పలు కీలక ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో అదానీ ఇన్‌ఫ్రా, రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్ అనుబంధ సంస్థ) ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టుకు సంబంధించి భూమిని 'సేల్ అగ్రిమెంట్' బదులుగా 'సేల్ డీడ్' కింద రిజిస్టర్ చేసేందుకు ఆమోదం తెలిపింది.అలాగే, విశాఖలో ఐటీ పార్క్ ఏర్పాటుకు క్రెడెన్స్ రియాలిటీ సంస్థకు అనుమతినిచ్చింది. దీని ద్వారా రూ.386.88 కోట్ల పెట్టుబడి, 6,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు 2 ఎకరాల భూమి కేటాయింపుతో రూ.425 కోట్ల పెట్టుబడి, 2,500 ఉద్యోగాలకు; సిటెక్ డేటా లిమిటెడ్‌కు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కోసం 40 సెంట్ల భూమి కేటాయింపుతో రూ.1,800 కోట్ల పెట్టుబడికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

**ఎలక్ట్రానిక్స్, లిథియం బ్యాటరీల తయారీకి ఊతం**

ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక పరికరాల తయారీ రంగంలో రాష్ట్రానికి పెద్దపీట వేస్తూ క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. పీజీ టెక్నో ప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఏసీల తయారీ యూనిట్‌ను విస్తరించనుంది. రూ.1,305 కోట్ల పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్టు ద్వారా 2,910 మందికి ఉపాధి లభించనుంది. మరోవైపు, చిత్తూరు జిల్లా కుప్పంలో ఎలక్ట్రిక్ వాహనాలకు అత్యంత కీలకమైన లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన ముడి పదార్థాల ప్రాజెక్టును ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 105 ఎకరాల భూమి కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.2,550 కోట్ల పెట్టుబడి, 4,000 ఉద్యోగాలు రానున్నాయి.

**సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు**

ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంటున్న సెమీకండక్టర్ల తయారీ రంగంలో ఏపీ కీలక ముందడుగు వేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సంస్థ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను స్థాపించనుంది. ఇందుకోసం 60 ఎకరాల భూమి కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పెట్టుబడి విలువ రూ.10,239.78 కోట్లు కావడం విశేషం. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన అనేక ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

**స్టీల్, భారీ పరిశ్రమలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో ఉక్కు, భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించింది. విశాఖపట్నంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ తన ఐరన్ ఓర్ పెల్లెట్ ప్లాంట్ సామర్థ్యాన్ని 7 మిలియన్ టన్నుల నుంచి 11 మిలియన్ టన్నులకు విస్తరించనుంది. ఈ రూ.1,400 కోట్ల ప్రాజెక్టు ద్వారా 760 మందికి ఉపాధి లభించనుంది. నెల్లూరు జిల్లాలో శామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ రూ.3,678 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 3,200 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

**దేశంలోనే తొలిసారి.. అమరావతిలో క్వాంటం వ్యాలీ**

భవిష్యత్ సాంకేతికత అయిన క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటులో భాగంగా సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ హబ్, హై పర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సౌకర్యానికి ఆమోదం తెలిపింది. క్వాంటం ఏఐ గ్లోబల్, పీక్యూ స్టేషన్ వంటి సంస్థలు కూడా తమ ప్రాజెక్టులను ఇక్కడ ఏర్పాటు చేయనున్నాయి. దేశంలో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించినా, ఏ రాష్ట్రం ముందుకు రాని తరుణంలో చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ముందడుగు వేస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు.

**విద్యా, పరిపాలన రంగాల్లో కీలక సంస్కరణలు**

పరిశ్రమలతో పాటు విద్య, పరిపాలన రంగాల్లోనూ క్యాబినెట్ కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు నిబంధనలను సరళతరం చేస్తూ 'ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్-2016'కు సవరణలు చేసింది. దీని ప్రకారం యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన భూమిని 50 ఎకరాల నుంచి పట్టణ ప్రాంతాల్లో 10, ఇతర ప్రాంతాల్లో 15 ఎకరాలకు తగ్గించారు. ఎండోమెంట్ ఫండ్‌ను రూ.15 కోట్ల నుంచి రూ.5 కోట్లకు తగ్గించారు. అలాగే, ఉద్యోగ నియామకాలకు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు-1975 స్థానంలో 'ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్-2025'ను అమలు చేసేందుకు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం రాష్ట్రాన్ని 4 జోన్ల నుంచి 6 జోన్లుగా, 2 మల్టీ జోన్లుగా పునర్వ్యవస్థీకరించారు.

**పర్యాటకం, ఇరిగేషన్, ఇతర కీలక ఆమోదాలు**

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాల పరిరక్షణకు పీపీపీ పద్ధతిలో 'అడాప్ట్ ఏ మాన్యుమెంట్' పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అకాడమీ నిర్మాణ గడువును 2028 జూన్ వరకు పొడిగించింది. విజయవాడలో నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ స్థలాన్ని ఆధునిక పుష్పాల మార్కెట్‌గా మార్చేందుకు, పలు ఇరిగేషన్ ప్రాజెక్టుల సవరించిన అంచనాలకు, భారత్ డైనమిక్స్ వంటి సంస్థలకు భూ కేటాయింపుల్లో ఎదురైన సమస్యల పరిష్కారానికి కూడా మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.అదే సమయంలో, 2017లో కేటాయించిన భూమిలో పరిశ్రమ పెట్టని వీరవాహన ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్ కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## యూపీలో పడవ బోల్తా... 10 మంది మృతి

**మొదటిపేజీ తరువాయి -** ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వివరాల్లోకి వెళితే, పంజాబ్‌కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు,



అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి.ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. స్థానిక యంత్రాంగం బాధితులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయుల ఇళ్లలో 5 ట్రిలియన్ డాలర్ల బంగారం

**మొదటిపేజీ తరువాయి –** భారతీయ కుటుంబాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ప్రపంచంలోని అగ్రశ్రేణి 10 సెంట్రల్ బ్యాంకుల వద్ద ఉన్న మొత్తం బంగారం కంటే ఎక్కువగా ఉన్నాయని ప్రముఖ వాణిజ్య మండలి అసోచామ్ తన నివేదికలో సంచలన విషయం వెల్లడించింది. 2024-25, 2026 ఆరంభంలో బంగారం ధరలు భారీగా పెరగడంతో, భారతీయుల ఇళ్లలో ఉన్న పసిడి విలువ ఏకంగా 5 ట్రిలియన్ డాలర్ల (రూ.464 లక్షల కోట్లు) స్థాయికి చేరిందని అంచనా వేసింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రైవేట్ సంపదలో ఒకటిగా నిలిచింది.అయితే, ఇంత భారీ మొత్తంలో ఉన్న బంగారం సరైన వినియోగంలోకి రావడం లేదని, వినియోగంలోకి వస్తే ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారగలదని అసోచామ్ అభిప్రాయపడింది. ప్రతి ఏటా ఇళ్లలోని బంగారంలో కనీసం 2 శాతాన్ని ఆర్థిక సాధనాల్లోకి మళ్లించగలిగితే, దేశ ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని విశ్లేషించింది. ఇదే ధోరణి కొనసాగితే, 2047 నాటికి దేశ జీడీపీకి అదనంగా 7.5 ట్రిలియన్ డాలర్లు జతవుతాయని, తద్వారా మన ఆర్థిక వ్యవస్థ 40 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటగలదని అంచనా వేసింది.ప్రస్తుతం ఇళ్లలో ఉన్న బంగారం చాలా వరకు అధికారిక ఆర్థిక వ్యవస్థకు దూరంగా ఉంది. దీనిని గోల్డ్ మానిటైజేషన్ పథకాలు, గోల్డ్ లోన్లు, బంగారం ఆధారిత ఆర్థిక సాధనాల ద్వారా వినియోగంలోకి తేవాలని అసోచామ్ సూచించింది. ఇప్పటికే బంగారంపై రుణాలు తీసుకునే ధోరణి పెరుగుతోందని, నవంబర్ 2025 నాటికి బంగారం, ఆభరణాలపై రుణాలు రూ.24.34 లక్షల కోట్లకు చేరాయని నివేదిక తెలిపింది.ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం, భారత్ వద్ద అధికారికంగా సుమారు 880 టన్నుల బంగారం నిల్వలు ఉండగా, ప్రపంచంలో 8వ స్థానంలో ఉంది. కానీ, ఇళ్లలో ఉన్న ప్రైవేట్ బంగారం నిల్వలు దీనికంటే ఎన్నో రెట్లు అధికమని, ఏ దేశంలోనూ ఇంతటి ప్రైవేట్ బంగారం లేదని అసోచామ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, దేశ దీర్ఘకాలిక వృద్ధి కోసం ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న బంగారం ఉత్పాదకతను పెంచాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ కుమార్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి –** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపు తీసుకున్నారు. ఈరోజు ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామంతో ఆయన ఇక జాతీయ రాజకీయాలకే పరిమితం కానున్నట్లు స్పష్టమైంది. త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు నితీశ్ స్వయంగా వెల్లడించారు. ఈ ప్రమాణస్వీకారంతో నితీశ్ కుమార్ తన ఖాతాలో ఓ అరుదైన ఘనతను చేర్చుకున్నారు. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ, రాజ్యసభ.. ఇలా నాలుగు చట్టసభల్లోనూ సభ్యుడిగా పనిచేసిన కొద్దిమంది నేతల జాబితాలో ఆయన చేరారు.రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకార కార్యక్రమం కోసం ఆయన గురువారమే ఢిల్లీకి



చేరుకున్నారు. మార్చి 16న రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన నితీశ్, మార్చి 30న తన శాసనమండలి సభ్యత్వానికి (ఎమ్మెల్సీ) రాజీనామా చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవి నుంచి కూడా తప్పుకోవాల్సి ఉంటుంది.ఈ సందర్భంగా ఢిల్లీలో నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. "బీహార్‌లో చాలా పనులు చేశాను. ఇక ఇక్కడే (ఢిల్లీ) ఉండి సేవ చేయాలని భావిస్తున్నాను. మూడు నాలుగు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తాను. కొత్త ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యతలు చేపడతారు" అని స్పష్టం చేశారు.2005 నవంబర్‌లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నితీశ్ కుమార్ అసెంబ్లీకి పోటీ చేయకుండా, శాసనమండలి సభ్యుడిగానే కొనసాగుతున్నారు. 2006 నుంచి వరుసగా నాలుగుసార్లు ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నితీశ్, ఆ తర్వాత లోక్‌సభ ఎంపీగా కూడా సేవలందించారు. తాజా పరిణామంతో బీహార్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలుకానున్నాయి.

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

**వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 10 :-** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసిన భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వం ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## 101 జీవో నర్సింగ్ ఆఫీసర్స్ స్టేట్ జేఏసీ కోటిలోని డిప్యూటీ డైరెక్టర్ విద్యులత ని కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 10. :** మేల్ నర్సింగ్ ఆఫీసర్స్ కు జరిగినటువంటి అన్యాయాన్ని, లింగ వివక్షతను, వివరించడం జరిగింది. అంతేకాకుండా ఫిమేల్ నర్సింగ్ నర్సింగ్ ఆఫీసర్లకు ప్రమోషన్స్ ఇవ్వగా మిగిలిపోయినటువంటి 105 పోస్టులను 101 జీవోను త్వరగా సవరించి న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగింది. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం కమిటీ ద్వారా రీమార్క్స్ ను త్వరగా పూర్తిచేసి ఫైల్ ను ఈనెల 15వ తారీకు లోపు గవర్నమెంట్ కు పంపిస్తానని మాట ఇవ్వడం జరిగింది, అంతేకాకుండా ఫిమేల్ నర్సింగ్ ఆఫీసర్స్ కు 233 నర్సింగ్ లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసినందున డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కి, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్న వారిలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు శేఖర్, వైస్ ప్రెసిడెంట్ నెల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోట్ల ప్రవీణ్ కుమార్, మీడియా మేనేజర్ రాథోడ్ కిరణ్ కుమార్, ఫ్లోరెన్స్ నైటింగేల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నక్క సూర్య కుమార్ పాల్గొనడం జరిగింది.

## ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్ యంత్రాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.





**ఎల్బీనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 10(వార్త సంధ్య):** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నియోజకవర్గ ప్రజలు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి దోమలపై యుద్ధం అనే నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తన పిలుపు మేరకు అభిమానులు స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేసి, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం వేళ ఫాగింగ్ నిర్వహిస్తున్నారని వివరించారు.గత ప్రభుత్వ కాలంలో కేటీఆర్ గారి సూచనల మేరకు చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకులు పేరుకోకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, డ్రోన్ల సహాయంతో దోమల నివారణకు ప్రయోగాత్మక పరీక్షలు నిర్వహించి విజయవంతం చేసినట్లు గుర్తు చేశారు. అలాగే, దోమల లార్వాను అరికట్టేందుకు గంబూజియా చేప పిల్లలను చెరువుల్లో వదిలినట్లు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా చేరుకోలేని ప్రాంతాల్లో కూడా మందులు పిచికారీ చేసినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై తగిన దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. చెరువుల్లో పెరుగుతున్న గుఱ్ఱపుడెక్క ఆకులను తొలగించకపోవడంతో దోమల సమస్య పెరిగిందని అన్నారు. ప్రజలు మలేరియా, డెంగీ వంటి జ్వరాల భయంతో ఉదయం, సాయంత్రం బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని పేర్కొన్నారు. తాను చేపట్టిన "దోమలపై యుద్ధం" కార్యక్రమం కారణంగా ప్రభుత్వంలో చలనం వచ్చి, ప్రతి డివిజన్‌కు ఫాగింగ్ యంత్రాలను కేటాయించాల్సి వచ్చిందని తెలిపారు. ఇది ప్రజల పోరాట ఫలితమని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డిప్యూటీ కమిషనర్లు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 10 :** ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1 శాతం డి ఎ ను పెంచుతున్నట్లు ప్రకటించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంతకు ముందు 50.7 శాతం డి ఏ ఉండగా, ఇపుడు దాన్ని 52.8 శాతం కి పెంపు పెరిగిన డి ఎ జనవరి 1, 2026 నుండి అమలు గడిచిన మూడు నెలలకు గాను ఒక్కోనెలలో సప్లిమెంటరీ బిల్స్ ద్వారా చెల్లించనున్న ప్రభుత్వం పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీ పై ప్రతి నెల 2.82 కోట్ల రూపాయల అదనపు భారం చివరగా జూలై 2025 లో కూడా 2.1 శాతం డి ఏ పెంచిన రాష్ట్ర ప్రభుత్వం. జూలై 2025 లో 48.6 శాతం నుండి 50.7 శాతంనికి పెంపు ప్రస్తుతం పెరిగిన 2.1 శాతం డీఏ తో 52.8 శాతంకి చేరింది.. మే 2024 లో ఆర్ పి ఎస్ - 2017 అమలు తరువాత ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలు లేవు.. డీఏ లో పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కి అభినందించిన ఆర్టీసీ ఎండీ ఇతర ఉన్నతాధికారులు.. ఆర్టీసీ లో పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు రీజియన్ లో ఆర్ ఎం లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని నిర్వహించారు.. పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు..మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఉన్న ఏకైక పెండింగ్ డీఏ ను ప్రభుత్వం విడుదల చేసింది.. జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది..జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ లు భవిష్యత్ లో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుంది..తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో మొదటి నుండి ఆర్టిసి సంస్థ పరిరక్షణ ,ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌల్యభం కేంద్రంగా పని చేస్తుంది.. సంస్థకు ప్రధానంగా కార్మికుల సంక్షేమం పై వారికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణ కు ఆసుపత్రి అప్గ్రేడేషన్ ,కారుణ్య నియామకాలు,దీర్ఘ కాలంగా రిమూవ్ అయిన వారిని త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవడం ,కొత్త నియామకాలు చేపట్టి పని భారం తగ్గించడం ,కొత్త బస్సులు కొనుగోలు లాంటి అనేక కార్యక్రమాలు చేస్తుంది.. పెండింగ్ లో ఉన్న డీఏ 2.1 శాతం పెంచడం వల్ల గతంలో ఉన్న 50.7 శాతం నుండి 52.8 శాతానికి పెరిగింది.. తెలంగాణ లో ఉన్న ప్రతి ఆర్టీసీ ఉద్యోగులందరికీ ఇది ఉపయోగపడుతుంది తెలంగాణ లో లైఫ్ లైన్ గా ఉన్న ఆర్టీసీ నీ మరింత ప్రజల్లోకి తీసుకెళ్లలా కృషి చేయాలి.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.. ఆర్టీసీ సిబ్బంది ఎన్నోరోజులనుంచి ఎదురుచూస్తున్న డీఏ ను ప్రకటించడం సంతోషమని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమమే మా ప్రధాన ధ్యేయని నాగిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈడీ లు . సిహెచ్.వెంకన్న, . ఖుస్రో షా ఖాన్,శ్రీ. రాజశేఖర్, సాల్మన్, ఎఫ్ఏ విజయపుష్ప,సి ఒ ఏం .శ్రీధర్, సిపిఎం ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి సచివాలయం నందు నలుగురు మంత్రులను కలిసిన తిరువూరు టి.డి.పి. నాయకులు.





**తిరువూరు, ఏప్రిల్ 10(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం. :** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు నాయకత్వంలో అమరావతి సచివాలయం నందు నలుగురు మంత్రులను తిరువూరు పట్టన టి.డి.పి నాయకులు కలిసారు.అమరావతి లోని సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఛాంబర్ లో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా. తిరువూరు పట్టణంలో బీసీ భవన్ ఏర్పాటు,తిరువూరు నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనారిటీ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ వేసవి సెలవుల్లో హాస్టళ్ల లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని,మంత్రులను ఎమ్మెల్యే కోరారు.

## బాలికపై లైంగిక వేధింపులు : డాక్టర్‌కు ఏడేళ్ల జైలు శిక్ష



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడైన ఓ వైద్యుడికి కూకట్‌పల్లిలోని ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ (పోక్సో) కోర్టు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 30,000 జరిమానా విధిస్తూ శుక్రవారం సంచలన తీర్పునిచ్చింది.

**కేసు వివరాలు:**

కె.పి.హెచ్.బి కాలనీలోని ఆదిత్యనగర్‌కు చెందిన డాక్టర్ కందుల సుబ్బారావు (76) పై 2023లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. నిందితుడు ఒక బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కె.పి.హెచ్.బి పోలీసులు క్రైమ్ నంబర్ 99/2023, సెక్షన్ 9 తీ/ష 10 (గూజూజూ-ూవ్) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**కోర్టు తీర్పు:**

ఈ కేసుపై విచారణ చేపట్టిన గౌరవ ఇన్చార్జ్ న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు 30 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో అదనపు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**పోలీసుల కృషి:**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పీపీ శ్రీమతి పి. సంతోష్ కుమారి వాదనలు వినిపించగా, కె.పి.హెచ్.బి ఎస్.ఐ ఎన్. రాజేందర్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత ఎస్.హెచ్.ఓ ఎస్. రాజశేఖర్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ ఎన్. ప్రవీణ్ కుమార్, మరియు సి.డి.ఓలు రఘురామ్ రెడ్డి, ప్రభునందన్ రెడ్డిలను ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బహుమతులు అంధజేత.



**తిరువూరు, ఏప్రిల్ 10(వార్త సంధ్య):-ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** ఇటీవల ప్రకటించిన ఐఎస్టీఎస్ఓ ఒలింపియాడ్ ఫలితాలలో తిరువూరు శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆరో తరగతి విద్యార్థి నెల్లూరి శిరీష్ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌ను సాధించి ప్రతిభ చాటగా,ఐదో తరగతి విద్యార్థి నెల్లూరి రితీష్ మొదటి బహుమతిగా లెనోవా ట్యాబ్‌ను గెలుచుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కు స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ విజయాలు వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని శాసనసభ్యులు పేర్కొన్నారు.ఈ ప్రతిభావంతులైన విద్యార్థులకు శాసనసభ్యులు అయన కార్యాలయం నందు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా విజేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ నరేంద్ర, ప్రిన్సిపల్ ఇబ్రహీం, ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## లంబడీల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి

**: జేఎన్టీయూలో గోడపత్రిక ఆవిష్కరణ**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** ఈ నెల 15న మాకుల భావసంగ్ మహారాజ్ మ్యారామా భవాని క్షేత్రంలో నిర్వహించనున్న లంబడీల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని లంబడీల ఐక్య వేదిక ముఖ్య సమ న్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ పిలుపు నిచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం లో రాష్ట్ర కన్వీనర్ భూక్యా రాహుల్ నాయక్ ఆధ్వర్యంలో ఈ సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి, ఆనవాళ్లను రూపుమాపే కుట్రలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లంబడీల ఆరాధ్య దైవాల పేర్లను మార్చి సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు: భావసంగ్ బావాను వేంకటేశ్వర స్వామిగా,మ్యారామా భవానీ ని మారెమ్మగా ,కురవి వీరన్నను వీరభద్రుడిగా మార్చేశారని పేర్కొన్నారు.తమ జాతి అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులు నాయకత్వం వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భాను నాయక్, నాయకులు సాగర్, వసంత, విశాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బోడ రామచంద్ర యాదవ్ ఆమరణ దీక్షకు బీసీ ఐక్యవేదిక మద్దతు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** బీసీల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడ రామచంద్ర యాదవ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

**ఈ నెల 11న మంగళగిరిలోని పూలే భవన్‌లో ప్రారంభం కానున్న ఈ దీక్షలో బీసీల ప్రధాన డిమాండ్లయిన:**

బీసీ రక్షణ చట్టం అమలు. చట్టసభల్లో 44% రిజర్వేషన్లు. బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయింపు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల వెంకటేష్ యాదవ్, పల్నాడు వెంకటేష్ యాదవ్, బిల్డర్ రమణ యాదవ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొని, బీసీ నాయకులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్

## యంత్రాలను ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**లహయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 10:** ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నియోజకవర్గ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారు అని గుర్తించి దోమలపై యుద్ధం అనే నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా నా పిలుపు మేరకు నా యొక్క అభిమానులు తమ,తమ స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో సాయంత్రం పూట ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. గత భారస ప్రభుత్వంలో కేటీఆర్ సూచనల మేరకు ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది.అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదిలి లార్వాను మింగేయడం జరిగింది.అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు.కానీ ప్రస్తుతం ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుంది.ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న హులుకులేదు పలుకులేదని అన్నారు.ప్రస్తుతం ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా,డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు అని అన్నారు.అలాగే నోరు తెరిస్తే నోట్లోకి దోమలు పోతున్నాయి అని అన్నారు.ఇప్పటికి కూడా ఆయిల్ బాల్స్ మరియు గంబూజియా చేపల ప్రస్తావన ఎక్కడ లేకుండా ఇట్టి ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు.గత కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి దోమలపై యుద్ధం కార్యక్రమం చేయడం వల్ల ఇట్టి ప్రభుత్వంలో చలనం వచ్చి డివిజన్ కు ఒక్కో ఫాగింగ్ యంత్రం కేటాయించడం జరిగిందన్నారు.ఇదంతా సుధీర్ రెడ్డి చేసిన పోరాట పటిమ వల్లే సాధ్యమైందని ప్రజలందరూ సంతోషిస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు పలువురు డిప్యూటీ కమీషనర్లు,ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 10. :** సుప్రసిద్ధ సామాజిక విప్లవకారుడు, గొప్ప సంఘ సంస్కర్త,మేధావి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయనకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖుడని,1873లో "సత్యశోధక సమాజం"అనే సంస్థను స్థాపించారన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరి అనే గ్రంథాన్ని,ఛత్రపతి శివాజీ,సార్వజనిక్ సత్యధర్మ తదితర పుస్తకాలు రాశారని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.మహాత్మా పూలే తన సతీమణి సావిత్రిబాయికి చదువు చెప్పి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడమే కాక బాలికల కోసం ప్రత్యేకంగా 1848లో పాఠశాలను నెలకొల్పారని వివరించారు.వితంతువులు,అనాథల కోసం 1853లో సేవాసదన్ స్థాపించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.గాంధీజీ కంటే ముందుగానే ప్రజలు ఆయన్ను "మహాత్మా" అని కొనియాడేవారన్నారు.మహాత్మా పూలే తాడిత పీడిత వర్గాలకు అందించిన నిస్వార్థ సేవల గురించి తెలుసుకుని ఆయన నుంచి తాను స్ఫూర్తి పొందినట్లు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేర్కొనడాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు.మహాత్మా పూలే,భారతరత్న డాక్టర్ అంబేద్కర్,సావిత్రి బాయిల స్ఫూర్తితో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెద్ద సంఖ్యలో గురుకులాలను ప్రారంభించి అన్ని వర్గాల వారికి ఉన్నత విద్యను మరింత చేరువ చేశారన్నారు.కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత ప్రాధాన్యత లభించిందని, కే.కేశవరావు ,డీ.శ్రీనివాస్, బడుగుల లింగయ్య యాదవ్,బండా ప్రకాష్ ముది రాజుతో పాటు తనను పెద్దల సభ రాజ్యసభకు పంపారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అదేవిధంగా 25 మంది బీసీ నాయకులకు ఎమ్మెల్యే టికెట్లిచ్చారని,సిరికొండ మధుసూదనాచారిని అసెంబ్లీ స్పీకర్ గా, స్వామిగౌడ్ ను కౌన్సిల్ ఛైర్మన్ గా నియమించి గౌరవించారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అలాగే,జోగు రామన్న, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్,తీగుళ్ల పద్మారావు గౌడ్,వీ.శ్రీనివాస్ గౌడ్ లను తన మంత్రివర్గంలో చేర్చుకున్నారని తెలిపారు.విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు గాను ఆసక్తి చూపే యువతకు "మహాత్మా జ్యోతిరావు పూలే" పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించిన మహానేత కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.న్యాయమైన హక్కుల సాధనకు, రాజ్యాధికారంలో సముచితమైన వాటా కోసం మనమందరం మరింత సంఘటితమై ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు బీసీ సమాజానికి పిలుపునిచ్చారు.

# అలుసుగా తీసుకోవద్దు - ఇలాంటి ఆటలొద్దు

**ప్రభుత్వానికి హైకోర్టు హెచ్చరిక**

**పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలు**

**పూర్తిగా చెల్లించాల్సిందే**

**ఒక్కటి పెండింగ్ ఉన్నా వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందే**

**ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి తేల్చి చెప్పిన హైకోర్టు**



వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్, జీపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, సరెండర్ సెలవులు, ఆర్జిత, గ్రూప్ ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను ఏప్రిల్ 9వ తేదీలోగా ఇవ్వాలన్న ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మొత్తం 737 మందికి చెల్లించామని సర్కారు చెబుతున్నా, పరిష్కారమైన పిటిషన్లను చూస్తే 221 మాత్రమే ఉన్నాయంది. టోకెన్లు జారీ అయినప్పటికీ పూర్తి స్థాయిలో మాత్రం చెల్లింపులు అవ్వలేదంది. ఈ నేపథ్యంలో వారికి చివరి అవకాశం ఇస్తున్నామని, ఈలోగా పాక్షిక చెల్లింపులు కాకుండా పూర్తిస్థాయిలో చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.

**ఒక్కటి పెండింగ్ ఉన్నా - విచారణకు హాజరవ్వాల్సిందే :** ఒక్కటి పెండింగ్ ఉన్నా గత ఉత్తర్వుల ప్రకారం వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాకు స్పష్టం చేసింది. మరోసారి గడువు ఇస్తున్నామని అలుసుగా తీసుకోవద్దని, కోర్టులతో ఇలాంటి ఆటలొద్దని హెచ్చరించింది. అంతేకాదు రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల జీతం ఆగినా కూడా పట్టించుకోమని, పదవీ విరమణ చేసిన వారికి చెల్లించకపోతే అనుమతించే ఛాన్సే లేదని తేల్చి చెప్పింది. అదేమీ ప్రభుత్వ డబ్బు కాదని, వారి సొంత డబ్బని, పిల్లల చదువులు, పెళ్లిళ్ల వంటి అవసరాలకు దాచుకున్న నిధి వారికి కావాల్సిన సమయంలో అది ఉపయోగపడటం లేదంది.

**జూన్ 10వ తేదీకి వాయిదా :** మరో అవకాశంగా విచారణను జూన్ 10కి వాయిదా వేస్తూ, ఆరోజు ఒక్కో పిటిషనర్‌కు సొమ్ము చెల్లించినట్లు పిటిషన్‌వారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలంటూ గత సంవత్సరం ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై దాఖలైన సుమారు 572కి పైగా కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ఏప్రిల్ 9వ తేదీన విచారణ చేపట్టారు. 3656 టోకెన్లు జారీ చేశామని, అందులో 1056కి చెల్లింపులు జరిగాయని, మరో 2600 టోకెన్లకు చెల్లించాల్సి ఉందని, ఇవన్నీ ఏప్రిల్ 9లోగా చెల్లిస్తామని హామీ ఇచ్చింది, కానీ వాటిని పూర్తిస్థాయిలో చెల్లించకపోవడంపై న్యాయమూర్తి ప్రశ్నల వర్షం కురిపించారు.

**దాదాపు 4000 టోకెన్లు క్లియర్ :** దీంతో ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ల తరఫు న్యాయవాదులందరూ ఇక్కడ లేరని, కొంతమంది మాత్రమే ఇక్కడ ఉన్నారని తెలిపారు. 758లో 737 మందికి చెల్లించామని అన్నారు. దాదాపు 4000 టోకెన్లను క్లియర్ చేశామన్నారు. ట్రెజరీ రికార్డుల నుంచి జాబితాను పరిశీలించాలన్నారు. న్యాయవాదులు వారి పిటిషనర్ల నుంచి వివరాలు తెలుసుకుని కోర్టుకు తెలియజేయమన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ పూర్తి స్థాయిలో డబ్బు చెల్లించలేదన్నారు.737 మంది అంటున్నా ఒక్కో వ్యక్తికి 2 నుంచి పది వరకు హెడ్‌ల కింద టోకెన్లు జారీ అయ్యాయని, వీటిలో కొన్నింటికి చెల్లింపులు జరిపి, మరి కొన్నింటిని నిలిపి వేశారన్నారు. కొందరికి 2 శాతం డబ్బు మాత్రమే అందిందని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి చివరిగా మరో అవకాశం ఇస్తున్నామంటూ జూన్ 10వ తేదీలోగా మొత్తం మిగిలిన బకాయిలు చెల్లించి అమలు నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు.

**ప్రభుత్వ డబ్బు కాదని హైకోర్టు స్పష్టం :** పదవీ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న కష్టార్జితమని, ఇదేమీ ప్రభుత్వ డబ్బు కాదని హైకోర్టు పేర్కొంది. ఇప్పటి వరకు పదవీ విరమణ డబ్బు అందుకోకుండానే సుమారు 80 మందికి పైగా మృతి చెందారు. చెల్లింపులు చేయాలని 6 నుంచి 9 నెలల వరకు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోతోందని గతంలో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# అందుబాటులో 'రైల్ పార్సిల్ యాప్'

**ఇక ఇంటి నుంచే పికప్, డెలివరీ సేవలు**

**తక్కువ ధరల్లోనే డెలివరీ సౌకర్యం**

**యాప్ ద్వారా బైక్ డెలివరీకి గరిష్ఠంగా రూ.2500 మాత్రమే**

**డిజిటల్ చెల్లింపుల సౌకర్యంతో సురక్షిత లావాదేవీలు**

**బల్క్ షిప్‌మెంట్ బుకింగ్ సదుపాయం కూడా**




ఏదైన వస్తువును మీరున్న ప్రాంతం నుంచి మరో చోటుకు రైలు మార్గం ద్వారా పంపించాలనుకుంటున్నారా? మీ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను, సామగ్రిని మరోచోట ఉన్న మీ బంధువులో లేకపోతే స్నేహితుల చెంతకు చేర్చాలనుకుంటున్నారా? ఫర్నిచర్, గృహోపకరణాలు, తాజా వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార పదార్థాలు ఇలా ఏవైనా సరే రైల్ పార్సిల్ యాప్ ద్వారా ఇతర ప్రాంతాలకు ఇప్పుడు సులభంగా పంపించొచ్చు. స్టేషన్‌కు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి వివరాలు నమోదు చేసే అవసరం లేకుండానే, మొబైల్ ఫోన్‌లోంచే బుకింగ్ సదుపాయాన్ని కల్పించింది దక్షిణ మధ్య రైల్వేశాఖ. అతి తక్కువ ఖర్చుతోనే ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

**17 స్టేషన్లలో యాప్ సేవలు అమలు :** పైలెట్ ప్రాతిపదికన దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో రైల్ పార్సిల్ యాప్ ఆధారిత లాజిస్టిక్ వేదికను రైల్వే అధికారులు ప్రారంభించారు. హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, రాజమహేంద్రవరం, బెంగళూరు, చెన్నై తదితర నగరాల్లోని మొత్తం 17 స్టేషన్లలో ఈ సేవలను అమలు చేస్తున్నారు. ఈ యాప్ ద్వారా అతి తక్కువ సమయంలోనే పార్సిల్ బుకింగ్ చేసుకునే విధంగా అత్యాధునిక సదుపాయాలతో రూపొందించారు. స్థానికంగా పండే మిర్చితో పాటు పత్తి, పొగాకు వంటి వాణిజ్య పంటలను సాగు చేసే రైతులు, వ్యాపారులకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నది రైల్వే అధికారుల అంటున్నారు.



**బైక్ డెలివరీకి గరిష్ఠంగా రూ.2,500 :** హైదరాబాద్‌లో ఉన్న మీ స్నేహితుడి దగ్గర అరవై కేజీల బరువు ఉండే పుస్తకాలు ఉన్నాయనుకుందాం. వాటిని విజయవాడకి చేరవేయడానికి రోడ్డుమార్గంలో ప్రైవేటు లాజిస్టిక్ సంస్థలు ద్వారా తరలిస్తే దాదాపు రూ.5,500 తీసుకుంటాయి. ఈ రైల్ పార్సల్ యాప్ ద్వారా దానికయ్యే ఖర్చు రూ.1,450 ఉంటుంది. డోర్ డెలివరీ అయితే ఓ రెండొందలు ఎక్కువ కావొచ్చు అంతే. బైక్ డెలివరీ చేయడానికి ప్రైవేటు సంస్థలు రూ.ఆరువేల నుంచి రూ.ఎనిమిది వేలదాకా తీసుకుంటే, రైల్వే పార్సల్ యాప్ మాత్రం గరిష్ఠంగా రూ.2500 తీసుకుంటుంది. ఏదేమైనా ఇప్పటిదాకా వ్యాపారులే ఎక్కువగా వాడుకుంటున్న రైల్వే పార్సల్ సేవల్ని సామాన్యులకీ చేరువచేస్తోందీ రైల్ పార్సిల్ యాప్.

**రైల్ పార్సిల్ యాప్ ప్రత్యేకతలు :**

దేనినైనా డోర్ టు డోర్ పికప్ సదుపాయంతో పాటు డెలివరీ సేవలను కూడా కస్టమర్లకు అందుబాటులోకి తెచ్చారు. వినియోగదారులు నేరుగా తమ ఇళ్ల నుంచే ఇతర ప్రాంతాలకు సరకులను పంపించుకునే సౌకర్యం కల్పించడం ద్వారా వారి సమయంతో పాటు శ్రమ కూడా ఆదా అవుతుంది.ఫ్రైట్ లెక్కింపు సదుపాయం ఉండడం ద్వారా ముందుగానే దీనికి సంబంధించిన ఛార్జీలను వినియోగదారుడు అంచనా వేసుకోవచ్చు.ఆ సమయానికి అందుబాటులో ఉన్న రైళ్లను బట్టి ఏ రైలులో పంపించాలో ఎంపిక చేసుకునే వెసులుబాటు కూడా వినియోగదారులకు ఈ యాప్ ద్వారా ఉంది.రియల్ టైమ్ ట్రాకింగ్ అందుబాటులో ఉండడం ద్వారా పార్సిల్ ఎక్కడ ఉంది, ఏ పరిస్థితిలో ఉందో అనే విషయం ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంది.డిజిటల్ చెల్లింపుల సౌకర్యంతో సురక్షిత లావాదేవీలను కూడా ఈ యాప్ ద్వారా నిర్వహించొచ్చు.బుకింగ్ అనంతరం వినియోగదారులకు తక్షణ ధ్రువీకరణ సందేశాలు కూడా అందుతాయి.వ్యాపార అవసరాల కోసం బల్క్ షిప్‌మెంట్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని రైల్వేవర్గాలు తెలిపాయి. రైల్ పార్సిల్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# పీజేఆర్ నగర్‌లో చలివేంద్రం ప్రారంభం



వార్తా సంధ్య కూకట్‌పల్లి : ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్వారీ శశిధర్ మరియు శాంతమ్మ సేవ ట్రస్ట్ (టీం పట్వారీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎండల తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది కేవలం సేవ మాత్రమే కాకుండా బాధ్యతతో కూడిన సంస్కారమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న పట్వారీ శశిధర్ మరియు టీం పట్వారీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి కుమార్, కట్ల శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, నాగయ్య గౌడ్, టీం పట్వారీ సభ్యులు అజ్జు, షాహిద్, చరణ్, శ్రీపాద్, హరి మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లి135వ జయంతి

## సందర్భంగా సామాజిక సేవకులకులిపురస్కారాలు - 2026"



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 10:** ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5:00 గంటల నుండి 8:00 గంటల వరకుబొగ్గారాపు దయానంద్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్ని పురస్కారాలు అందజేస్తారు.వేదిక ప్యూపిల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ హాల్ ప్లాట్ నం.105, సూర్యలోక్ కాంప్లెక్స్,గన్ ఫౌండ్రీ, అబిడ్స్, హైదరాబాద్ ఆయోజకులు జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి ఇంటి లక్ష్మీ దుర్గ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమనికి విశిష్ట అతిథిగా లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బి విజయ్ రంగ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు జూల్లూరి గోపి కృష్ణ, లయన్ కల్పన సొంత్ పాల్గొననున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ దేశాలు గర్వపడేలా భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు. ఆయన జయంతిని ప్రతి ఒక్కరూ గొప్ప పండుగలా జరుపుకుందాం అనే సందేశం అందజేయనున్నారు.

# పాలమూరు అభివృద్ధి అడ్డుకునేందుకే

## హరీష్ రావు జిల్లాకు వచ్చారు: బోరెల్లి సురేష్



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 10 :** గత పది సంవత్సరాల నుంచి నుంచి పాలమూరు జిల్లా అభివృద్ధిలో కుంటపడిందనీ కుంటపడిన అభివృద్ధిని ప్రస్తుత ప్రజాపాలనలో పాలమూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలమూరు అభివృద్ధికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన వేళ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకులు దక్షిణ తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ ప్రాంతానికి వచ్చే అనేక అవరోధాలు సృష్టిస్తున్నారని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ అన్నారు . కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏరోజు దక్షిణ తెలంగాణ ప్రాంతంలో తీవ్రంగా వెనుకబాటుకు గురైన పాలమూరు అభివృద్ధి గురించి ఏ రోజు ఆలోచించలేదని కాళేశ్వరం ప్రాజెక్టు శరవేగంతో పూర్తిచేస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని నాయకులు కేసీఆర్ హరీష్ రావు అని అన్నారు. కేవలం ఉమ్మడి మెదక్ జిల్లా అయినా సిద్ధిపేట గజ్వేల్ సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి గురించి మాత్రమే వాళ్లు పని చేశారని పాలమూరు రంగారెడ్డిని పూర్తిగా నిర్లక్ష్యం ఊహిస్తూ పది శాతం పనులు కూడా పూర్తి చేయలేదని అన్నారు. అనేక సందర్భాల్లో ఈ జిల్లాకు కేవలం ఓట్ల కోసమే వచ్చిన మాజీ ముఖ్యమంత్రి ఈ ప్రాంత అభివృద్ధిని నోచుకోలేదని అందుకు ఉదాహరణ కోడేరు పానగల్ మండలాలే కారణమని అన్నారు అధికారం కోల్పోయిన ఆవేదనలో హరీష్ రావు అనేక ఆరోపణలు పాలమూరు జిల్లా అభివృద్ధి ప్రదాత జూపల్లి కృష్ణారావు గారిని ఉద్దేశించి చేశారని అన్నారు. వనపర్తి పానగల్ కోడేరు మండలాల కోసం రామన్నగట్టు రిజర్వాయర్ గురించి ఏ రోజు హర్షవర్ధన్ రెడ్డి నిరంజన్ రెడ్డి ప్రయత్నం చేయలేదని అందుకు సంబంధించిన ప్రణాళిక కోసం నాటి ప్రభుత్వాన్ని నిలదించలేదని అన్నారు. ఉత్తర ఆదిపత్య కులాలు దక్షిణ తెలంగాణ అభివృద్ధి గురించి అధికారం లో ఉన్నప్పుడు పట్టించుకోకుండా ఇప్పుడు కపట కన్నీరు కార్చడం వృధా అని బోర్లి సురేష్ అన్నారు

# పులగం నాగరాజుకు

## నివాళులర్పించిన లింగాల



హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 10 : సెంట్రల్ రైల్వే ట్రాక్మెన్ పులగం నాగరాజు అకాల మరణానికి చింతిస్తూ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ టీఎన్జీవో ఉద్యోగ సంఘ నేత ఫిరంగి శ్రీనివాసరావు డిస్కో వెంకన్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు రంజప్రసాద్ కొప్పుల రామనాథం ఎస్కే ఇక్బాల్ పేరం పల్లి మధు కుమార్ పాపారావు గడ్డి కొప్పుల గౌతమ్ విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్షులు కొప్పుల మోహన్ చందు గంగాధర్ తదితరులు ఘనంగా నివాళులర్పించి నాగరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని నాయకులు అన్నారు

# ‘మీ చేతగానితనమే‘ - పోలీసులపై హైకోర్టు ఆగ్రహం

**పోలీసులు నిద్రపోతున్నారు, పోస్టులు పెట్టేవాళ్లు రెచ్చిపోతున్నారు**

**వైఎస్సార్సీపీ నేత సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై విచారణలో హైకోర్టు ఆగ్రహం**

**పోలీసులు, సీఐడీ తీరును ఎండగట్టిన ఉన్నత న్యాయస్థానం**

సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టుల్ని నియంత్రించలేకపోవడం పోలీసుల చేతగానితనమేనంటూ హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్సార్సీపీ నేత సజ్జల భార్గవ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టింది.“పోలీసులు నిద్రపోతున్నారు, పోస్టులు పెట్టేవాళ్లు రెచ్చిపోతున్నారు“ అంటూ హైకోర్టు వ్యాఖ్యానించింది. 2029లో మీరు చేయబోయే విధ్వంసం కోసం ఎదురుచూస్తున్నాం అని ఫ్లెక్సీలు పెట్టారు అంటే వారికెంత ధైర్యం ఉండాలని నిలదీసింది. సీఎంను అవమానించడమంటే 5 కోట్ల మంది ప్రజల్ని అవమానించడం కాదా అని ప్రశ్నించింది. 2020లో హైకోర్టు జడ్జిలపై పోస్టుల కేసు సీబీఐకి అప్పగించినా ఫలితమే లేదంటూ న్యాయస్థానం అసంతృప్తిని వ్యక్తం చేసింది.

**సోషల్ మీడియాలో పేట్రేగిపోతున్నారు:** పోలీసుల చేతకానితనం వల్లే సోషల్ మీడియాలో అసభ్య, అవమానకర పోస్టులు పెడుతూ పేట్రేగిపోతున్నారని హైకోర్టు మండిపడింది. “2029లో మీరు చేయబోయే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నాం“ అని విజయవాడలో ఫ్లెక్సీ పెట్టాంటే వారికెంత ధైర్యం ఉండాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి కారణం పోలీసుల అసమర్థత కాదా అని హైకోర్టు నిలదీసింది.ఎవరిని విధ్వంసం చేస్తారు? రాష్ట్రాన్నా లేక రాష్ట్ర ప్రజలనా అంటూ హైకోర్టు ప్రశ్నించింది. ఉల్లంఘనలకు పాల్పడి ఇష్టమెచ్చినట్టు మాట్లాడాలన్నా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలన్నా భయపడేలా పోలీసుల చర్యలు ఉండాలని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో అసహ్య, అభ్యంతరకర పోస్టులను పోలీసులు సీరియస్‌గా తీసుకోకపోవడం వల్లే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం వస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించింది.పోలీసులు తీరు ఇలా ఉంటే ఎవరు భయపడతారని నిలదీసింది. పోలీసులు నిద్రపోతున్నారు కాబట్టే పోస్టులు పెట్టేవాళ్లు రెచ్చిపోతున్నారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించింది. ఇప్పటికే పోస్టులు పెట్టిన కేసుల్లో దర్యాప్తు సక్రమంగా పూర్తి చేసి, నిందితులను కోర్టు ముందు నిలబెడితే ఇంత ధైర్యం చేసేవాళ్లా అంటూ పోలీసులు, సీఐడీ తీరును ఉన్నత న్యాయస్థానం ఎండగట్టింది.

**పోస్టులు పెట్టే అధికారం ఎవరికీ లేదు:** సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా ముఖ్యమంత్రిని అవమానించడం అంటే 5 కోట్ల మంది ఆంధ్రులను అవమానించడం కాదా అంటూ హైకోర్టు నిలదీసింది. సిద్ధాంతపరంగా విభేదాలు ఉండొచ్చు కానీ వ్యక్తిగతంగా, కుటుంబసభ్యులను అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరికీ లేదని తేల్చిచెప్పింది.2020లో హైకోర్టు సిటింగ్ జడ్జిలపై తీవ్ర అభ్యంతరకర, ప్రతిష్ఠను దిగజార్చే పోస్టులు పెట్టారని గుర్తు చేసింది. ఈ వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన ఫిర్యాదుతో కేసులు నమోదు చేసినా, దర్యాప్తును సీబీఐకి అప్పగించినా ఫలితమే లేదంది. పోలీసులు, సీఐడీ, సీబీఐ ఏమీ చేయలేరనే ధైర్యంతోనే మళ్లీ మళ్లీ పోస్టులు పెడుతున్నారని హైకోర్టు ఆగ్రహించింది. జడ్జిలపై పోస్టులు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతమయ్యేది కాదని వ్యాఖ్యానించింది.మొదట్లోనే ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయకపోవడం పోలీసుల తప్పేనని




స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు తీవ్రంగా విఫలమయ్యారని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇమిగ్రేషన్ అధికారులు తనపై జారీ చేసిన లుకౌట్ సర్క్యులర్‌ని రద్దు చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్రస్థాయిలో ఈ విధంగా స్పందించింది.

**పోలీసులు ఎప్పుడైనా నోటీసిచ్చి పిలిచారా?:** పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీనారాయణ వాదనలు ఈ కేసులో వాదనలు వినిపించారు. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట పోలీసులు నమోదు చేసిన కేసులో సజ్జల భార్గవ్‌రెడ్డిని విచారణకు హాజరుకావాలని కోరితే రాలేదన్నారు. దర్యాప్తునకు సహకరించకపోవడంతో ఎల్‌ఓసీ జారీ చేయాలని ఆ జిల్లా ఎస్పీ అభ్యర్థించారని చెప్పారు.దీంతో సీఐడీ అదనపు డీజీ ఇమిగ్రేషన్ అధికారులకు లేఖ రాశారని హైకోర్టుకు విన్నవించారు. ‘2024 నవంబర్ 4న కేసు నమోదు చేశారన్న న్యాయమూర్తి 7న ఎల్‌ఓసీకి అభ్యర్థించారన్నారు. 8న ఎల్‌ఓసీ జారీ చేసినట్లు గుర్తు చేశారు. హైకోర్టు సీఆర్‌సీపీ సెక్షన్ 41(ఏ) ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని ఆదేశించిందన్నారు. పోలీసులు ఎప్పుడైనా నోటీసిచ్చి పిలిచారా అని ప్రశ్నించారు. భార్గవ్‌రెడ్డి అందుబాటులో లేకపోతే కుటుంబసభ్యులకు ఎందుకు నోటీసివ్వలేదని నిలదీశారు.నోటీసిస్తే తీసుకోలేదని, విచారణకు సహకరించలేదని అనేందుకు మీ దగ్గరేమైనా ఆధారాలున్నాయా’ అంటూ పోలీసులపై న్యాయమూర్తి ప్రశ్నల వర్షం కురిపించారు. ఎల్‌ఓసీ కాలపరిమితి సహజంగా ఏడాది మాత్రమే ఉంటుందన్నారు. ఈ కేసులో 2024 నవంబర్ 8న ఎల్‌ఓసీ ఇచ్చారన్నారు. 2025 నవంబర్ 7తో దాని గడువు ముగిసిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ గురువారం (నిన్న) ఉత్తర్వులు ఇచ్చారు.

# భాగ్యనగరంలో సన్ స్ట్రోక్!

**కూల్ డ్రింక్స్ సేల్స్ హైజంప్**

**మే నెలలో ఉండే తీవ్రమైన ఎండలు ఈసారి ఏప్రిల్‌లోనే**

**సాధారణం కంటే 3 డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు**

**హైదరాబాద్‌లో గణనీయంగా పెరిగిన శీతల పానీయాల విక్రయాలు**



సమ్మర్ వచ్చిందంటే చాలు భానుడి భగభగలతో అందరూ శీతల పానీయాల వైపు పరుగులు పెడుతుంటారు. ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కవగా ఉండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మే నెల ప్రారంభం కాకముందే అదే రీతిలో ఎండ తీవ్రతను ఎదుర్కొంటున్నారు. దీంతో గంట సేపు బయటకు వెళ్లామంటే చల్లని జ్యూస్‌లు లేదా నీళ్లు తాగకపోతే ఊరట లేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే రాజధాని నగరంలో రకరకాల శీతల పానీయాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి.

**భానుడి ప్రతాపంతో ఉక్కిరిబిక్కిరి :** సాధారణంగా మే నెలలో ఉండే తీవ్రమైన ఎండలు ఈసారి ఏప్రిల్‌లోనే కనిపిస్తున్నాయి. తెలంగాణలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయని ఇటీవల వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం దాదాపు 40 డిగ్రీల వరకు ఎండలు నమోదవుతున్నాయి. భానుడి ప్రతాపంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ వేడికి అందరూ శీతల పానీయాలు, పండ్ల రసాల వైపు పరుగులు పెడుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా శీతల పానీయాల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. సాధారణ రోజులతో పోలిస్తే వేసవిలో డిమాండ్ భారీగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.

**రాజధానిలోనూ ఇదే పరిస్థితి :** పని అవసరాలకు కాసేపు బయటకు వెళ్దామంటే చల్లని జ్యూస్‌లు లేదా నీళ్లు తాగకపోతే ఊరట లేని పరిస్థితి ఉంటోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో రకరకాల శీతల పానీయాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. సాధారణంగా మే నెలలో ఉండే తీవ్రమైన ఉష్ణోగ్రతలు ఈసారి కాస్త ముందుగానే నెలకొంటున్నాయి. వేసవి తాపం కారణంగా నగరవాసులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేసవి పూర్తిగా మొదలుకాకముందే నగరంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రోజూ నమోదయ్యే ఉష్ణోగ్రతలతో పోల్చితే 2 నుంచి 3 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం నగరంలో అనేక ప్రాంతాల్లో సుమారు 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**శీతల పానీయాలకు భారీ డిమాండ్ :** ఈ పరిస్థితుల్లో భాగ్యనగరం వ్యాప్తంగా శీతల పానీయాలు, పండ్ల రసాలకు భారీగా డిమాండ్ పెరిగింది. బయటకు వెళ్లే ప్రజలు ఎండ నుంచి ఉపశమనం కోసం చల్లని డ్రింక్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. నన్నారి, ఫాల్సా, చెరుకురసం, వివిధ పండ్ల జ్యూస్‌లకు మంచి గిరాకీ ఏర్పడింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో లభించే స్పెషల్ డ్రింక్స్ కోసం ప్రత్యేకంగా వెళ్లి తాగుతున్నామని నగరవాసులు చెబుతున్నారు.“వేసవి ఎండకు రోడ్లపై తిరిగే సందర్భంలో అలసిపోతాం. దీంతో శీతల పానీయాలు తాగాలని జ్యూస్ షాపులకు వెళ్తుంటాం. రుచి బాగుంటే నిత్యం అదే దుకాణాలకు వెళతాం. ఈ షాపుల్లో అనేక రకాల ఫ్లేవర్లలో జ్యూసులు లభిస్తాయి“ – స్థానికులు

**విక్రయాలు గణనీయంగా పెరిగాయి :** నగరంలో ఎండల తీవ్రత పెరగడంతో శీతల పానీయాల విక్రయాలు గణనీయంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే వేసవిలో డిమాండ్ భారీగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.“వేసవిలో ఫ్రూట్ ఫ్లేవర్ జ్యూస్‌లకు బాగా డిమాండ్ ఉంటుంది. సాధారణ రోజుల కంటే వేసవిలో అధికంగా వ్యాపారం జరుగుతుంది. మా షాపులో రూ. 15 నుంచి శీతల పానీయాలు అందుబాటులో ఉంటాయి. వీటికి ఫ్లేవర్స్ మేమే తయారు చేస్తాం. మా షాపు రోజూ తెరిచే ఉంటుంది“ – వ్యాపారి

**కల్తీ పానీయాలతో జాగ్రత్త :** వేసవి నేపథ్యంలో ఈ సమయాన్ని ఆసరాగా తీసుకుని కల్తీ పానీయాలు విక్రయించే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు. రుచి వాసనలో తేడా అనిపించినా, కల్తీ జరిగినట్లు అనుమానం వచ్చినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకుంటారని అంటున్నారు.

# తెలుగుభాషకు చిన్నయసూరి చేసిన సేవ అజరామరం

**అలాంటి వ్యక్తిని స్మరించుకోవడమంటే మాతృభాషను గౌరవించుకోవడమే‘**

**పరవస్తు చిన్నయ సూరి వైదుష్యం పేరిట జాతీయ సదస్సు**

**కేబీఎన్ కళాశాల, కృష్ణా వర్సిటీ, చెన్నపురి అకాడమీ ఆధ్వర్యంలో సదస్సు**

**కార్యక్రమంలో పాల్గొని చిన్నయసూరి గురించి ప్రసంగించిన ప్రముఖ వక్తలు**



తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి తెలుగు రచయిత, పండితులు పరవస్తు చిన్నయసూరి అనితరసాధ్యమైన కృషి చేశారని మండలి వేంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల అభిప్రాయపడ్డారు. అతని ప్రతి రచనలోనూ తార్కికత ఉంటుందని ఈ సందర్భంగా విక్రమ్ పూల అన్నారు.విజయవాడ కేబీఎన్ కళాశాల, కృష్ణా విశ్వవిద్యాలయం, చెన్నపురి తెలుగు అకాడమి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ‘పరవస్తు చిన్నయసూరి వైదుష్యం’ పేరిట నిర్వహించిన జాతీయ సదస్సులో మండలి వేంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పూల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యాకరణం లేని భాష చిల్లులు ఉన్న పడవలో ప్రయాణం చేయటమే అవుతుందని వివరించారు. వ్యాకరణం మీద పట్టు ఉంటే భాష మీద సాధికారత ఏర్పడుతుందని వివరించారు. చిన్నయసూరి రాసిన నీతిచంద్రికను మానవ జీవనగమన సూచికగా అభివర్ణించారు.

**తెలుగు భాషకు వ్యవస్థీకృత రూపమిచ్చిన చిన్నయసూరి:** వ్యాకరణ రచన ద్వారా తెలుగు భాషకు వ్యవస్థీకృత రూపం ఇచ్చిన ఘనత చిన్నయసూరికి దక్కుతుందని విక్రమ్ పూల అన్నారు. అర్చక ట్రైనింగ్ అకాడమి సంచాలకులు నంది వెలుగు ముక్తేశ్వరరావు మాట్లాడుతూ అనేక ఉద్యోగాల కోసం ప్రయత్నించిన చిన్నయసూరి చివరకు బ్రిటీషు మత బోధకులకు తెలుగు నేర్పించే ఉద్యోగ బాధ్యత తీసుకున్నారని వివరించారు. అయితే ఈ ప్రయత్నంలోనే బాలవ్యాకరణం, నీతిచంద్రిక గ్రంథాలను రచించారని గుర్తు చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాషను కేవలం మాట్లాడే సాధనంగా కాకుండా, ఒక వ్యవస్థగా, నియమాలతో కూడిన శాస్త్రంగా అభివృద్ధి చేయటానికి పరవస్తు చిన్నయసూరి కృషి చేశారని పేర్కొన్నారు.

**తెలుగు భాషకు చిన్నయసూరి సేవ అజరామరం:** చిన్నయ రచనల్లో ప్రతి నియమం వెనుక తార్కికత ఉంటుందని, చిన్నయసూరి తెలుగు వ్యాకరణానికి ఒక పద్ధతిని, క్రమాన్ని తీసుకువచ్చారని తెలియజేశారు. కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నయసూరి తెలుగు భాషకు చేసిన సేవ అజరామరమనీ, అటువంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం అంటే మన మాతృభాషను మనం గౌరవించుకోవడమే అవుతుందన్నారు. తెలుగు భాషను తప్పులు లేకుండా రాయడం, చదవడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రెస్ అకాడమి ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్, హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, చెన్నై తెలుగు అకాడమి మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ తూమాటి సంజీవరావు, మేరీస్ స్టెల్లా కళాశాల సంస్కృత విభాగాధిపతి డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.“ఈ ప్రపంచంలో విద్యార్థులంతా కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ లాంగ్వేజెస్‌ల మీద దృష్టి పెడుతున్నారు కానీ మాతృభాష ప్రాధాన్యతనేది వారికి తెలియడం లేదు. ఏ విషయం నేర్చుకోవాలన్నా సరే దానికి ముందుగా ఆ విద్యార్థికి మాతృభాష అనేది కీలక పాత్ర పోషిస్తుంది. విద్యార్థులంతా తెలుగు భాషను తప్పులు లేకుండా రాయడం, చదవడం నేర్చుకోవాలి“.

## కదులుతున్న వాహనాల టైర్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి

**‘సెల్ఫ్ ఛార్జింగ్ పవర్ వీల్‘ను అభివృద్ధి చేసిన ఐఐసీటీ**

**టైర్ల నుంచి నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పరికరం**

**హైదరాబాద్‌లోని భారతీయ రసాయన సాంకేతికత సంస్థ (ఐఐసీటీ) శాస్త్రవేత్తల ఘనత**

**చిన్న పరికరాలకు బ్యాటరీ అవసరం ఉండదని వెల్లడి**



కదులుతున్న వాహనాల టైర్ల నుంచి నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సరికొత్త సెల్ఫ్ ఛార్జింగ్ పరికరాన్ని హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది మార్కెట్లోకి వస్తే సెన్సర్లు, స్మార్ట్ వాహనాల్లోని చిన్న పరికరాలకు బ్యాటరీ అవసరం ఏ మాత్రం ఉండదని చెబుతున్నారు. డాక్టర్ ఉజ్వల్ పాల్ నేతృత్వంలోని రీసెర్చ్ టీం చేపట్టిన ఈ పరిశోధన వివరాలు తాజాగా అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ మెటీరియల్స్ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

**మూడు కీలక మార్పులు :** టైర్ల నుంచి వెలువడే యాంత్రిక శక్తిని సేకరించి, విద్యుత్ శక్తిగా మార్చడానికి ట్రిబో ఎలక్ట్రిక్ నానో జనరేటర్ (టీఈఎన్‌జీ) పవర్ వీల్‌ను రూపొందించారు. వాహనం టైర్ తిరుగుతున్నప్పుడు కలిగే వైబ్రేషన్లను ఈ సరికొత్త పరికరం విద్యుత్ శక్తిగా మారుస్తుంది. అయితే ఇది దశాబ్దకాలంగా ఉన్న టెక్నాలజీనే. కానీ ఐఐసీటీ శాస్త్రవేత్తలు ఇందులో మూడు కీలక మార్పులు చేశారు. అవి ఏంటంటే?

**ఎనర్జీ హార్వెస్టర్ :** టైర్ల నుంచి విద్యుత్తును సేకరించే ఈ పరికరంలో ప్రత్యేక మిశ్రమ మెటల్స్‌ను వాడారు. సాధారణంగా ఇలాంటి పరికరాల్లో ప్లాస్టిక్ లేదా మెటల్ పొరలను వినియోగిస్తారు. ఐఐసీటీ శాస్త్రవేత్తలు మెటల్ ఆర్గానిక్ ఫ్రేంవర్క్(ఎంవోఎఫ్) అనే ప్రత్యేక పదార్థాన్ని ఉపయోగించారు. దీని నిర్మాణంలో ఉద్దేశపూర్వకంగా కొన్ని లోపాలను కావాలనే సృష్టించారు. ఈ లోపాలతో ఎలక్ట్రాన్ల కదలిక మరింత వేగంగా జరిగి, అతి తక్కువ ఒత్తిడితో ఎక్కువ కరెంటు ఉత్పత్తవుతుంది.

**త్రీడీ ప్రింటింగ్ :** పరికరం తయారీలో అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీని జోడించారు. దీంతో తక్కువ ఖర్చుతో పెద్ద మొత్తంలో వీటి తయారీకి అవకాశం ఉంటుందని సైంటిస్టులు చెబుతున్నారు.

**స్మార్ట్ పవర్ వీల్ :** దీన్ని ఒక డివైజ్‌గానే కాకుండా పూర్తి సిస్టంతో స్మార్ట్ పవర్ వీల్‌గా డిజైన్ చేశారు. టైర్ల కదలికతో పాటు చక్రాలు రహదారిపై తిరిగేటప్పుడు వచ్చే వేడిని కూడా ఇది విద్యుత్తుగా మారుస్తుంది. తద్వారా పనితీరు మరింత మెరుగుపడింది.

**దీనివల్ల ఉపయోగాలు :**

టైర్లలో గాలి ఎంత ఉందో చూపే సెన్సర్లకు విడిగా బ్యాటరీ అవసరం లేకుండా, టైర్ కదలికతోనే అవి పని చేసేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది. త్రీడీ టెక్నాలజీ వల్ల టైర్ లోపల సరిగ్గా సరిపోయేలా నచ్చిన ఆకారంలో తయారు చేసి బిగించుకోవచ్చు.బ్రేక్ సెన్సర్లు, యాక్సిలరో మీటర్లకు ఇది నిరంతరాయంగా శక్తిని అందిస్తూనే ఉంటుంది.చిన్న చిన్న ఎలక్ట్రానిక్ పరికరాలకు తరచుగా బ్యాటరీ మార్చాల్సిన పని తప్పుతుంది. తద్వారా బ్యాటరీల వృథా కూడా గణనీయంగా తగ్గుతుంది.

# మంట లేకుండా వంట

**కొత్తగా క్రియేట్ చేసిన ఇంజినీరింగ్ విద్యార్థులు**

**మంట రాకుండా గ్యాస్ బర్నర్‌ను తయారు చేసిన తిరుపతి ఐఐటీ విద్యార్థులు**

**ఆవిష్కరణకు పేటెంట్ కూడా పొందినట్లు తెలిపిన పవన్**

**త్వరలోనే అమలులోకి రానున్నట్లు వెల్లడి**

నేటి యువ ఇంజినీర్లు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంలోని సమస్యలకు తమ మేధస్సుతో పరిష్కారాలు చూపిస్తూ ముందుకు సాగుతున్నారు. అలాంటి ప్రతిభను ప్రదర్శిస్తూ, ఐఐటీ తిరుపతి మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఒక వినూత్న ఆవిష్కరణను చేసి గృహిణుల జీవితాన్ని సులభతరం చేస్తున్నారు. వంటింటి పనులు, ముఖ్యంగా వంట సమయంలో చేతులు కాలటం, వేళ్లు, చున్నీలు, చీరకొంగులు మంటలు తగిలి దెబ్బతినటం అన్నీ చాలా సాధారణ సమస్యలు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ విద్యార్థులు స్మార్ట్, సురక్షితమైన గ్యాస్ బర్నర్ రూపొందించారు.

**బర్నర్ సమస్యలకు చెక్ :** సాధారణంగా ఇంట్లో వాడే గ్యాస్ బర్నర్లు ఇత్తడితో తయారు చేస్తారు. వాటిని సిలిండర్‌కు ఫిక్స్ చేసి ఆన్ చేస్తే, బర్నర్ రంధ్రాల ద్వారా మంట వెలుగుతుంది. అయితే, ఈ మంటలు ఉపయోగకరంగా ఉండటం కాదు, చాలా సార్లు అవి ఆపిన ఆగకుండా కొన్ని సార్లు వెలుగుతూ ఉంటాయి. దాని వల్ల చుట్టుపక్కల వస్తువులు, దుస్తులు నిండుగా కాలిపోవచ్చు. ఈ ప్రమాదాలు గృహిణుల భద్రతకు పెద్ద ముప్పు. అందుకే ఈ సమస్యకు సమాధానంగా ఐఐటీ తిరుపతి మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఒక స్మార్ట్ బర్నర్ రూపకల్పన చేశారు.

**గ్యాస్‌తో ఎర్రగా మారే బర్నర్ :** ఈ కొత్త బర్నర్ అల్యూమినా, సిలికాన్ కార్బైడ్ అనే రెండు పొరలతో కూడిన సిరామిక్ పదార్థంతో తయారు చేశారు. గ్యాస్ ఆన్ చేస్తే, ఈ బర్నర్ ఎర్రగా మారి వేడిని సమానంగా వ్యాప్తి చేస్తుంది. కానీ మంట కనబడదు. ఇది ఇన్‌డక్షన్ స్టౌవ్ లాగా పనిచేస్తుందనే చెప్పవచ్చు. వేడి అవ్వగానే బర్నర్ ఎర్రగా కనిపించి, వంటకి అవసరమైన వేడిని అందిస్తుంది. అందువల్ల కాలుష్య ఉద్గారాలు రావడం, మంటలు వ్యాపించడం వంటి సమస్యలు అసలు ఉండవు. ఈ స్మార్ట్ బర్నర్ కారణంగా గృహిణులు వంట చేసే సమయంలో భయపడాల్సిన అవసరం లేదు.

**గృహిణుల భద్రతకు సంబంధించిన ఒక పెద్ద అడుగు :** ఇంకా, ఈ ఆవిష్కరణ వల్ల గ్యాస్ వాడకం కూడా చాలా తగ్గుతుంది. సాధారణ బర్నర్లతో పోల్చితే ఈ స్మార్ట్ బర్నర్ ద్వారా గ్యాస్ 50 శాతం నుంచి



70 శాతం వరకు ఆదా అవుతుంది. అంటే, గ్యాస్ వాడకం తగ్గి, ఖర్చులు కూడా తగ్గుతాయి. ఇది ఒక కుటుంబానికి నెల చివరికి గ్యాస్ కొనుగోలులో అదనపు ఆదాతో పాటు సౌకర్యాన్ని ఇస్తుంది. ఈ ఆవిష్కరణకు సంబంధించిన ప్రత్యేకత ఏంటంటే, ఇది గృహిణుల భద్రతకు సంబంధించిన ఒక పెద్ద అడుగు. గృహిణులు వంటచేసేటప్పుడు ఇతర పనుల్లో మునిగి ఉంటారు. అలాంటప్పుడు పొరపాటున గ్యాస్ మంటలు దుస్తులకు అంటుకోవడం, ప్రమాదాలకు దారితీస్తుంది.ఈ స్మార్ట్ బర్నర్ వల్ల ఆ ప్రమాదాలు పూర్తిగా తగ్గిపోతాయి. ఈ ఆవిష్కరణకు పేటెంట్ కూడా పొందారు. ఇంజినీరింగ్ పీహెచ్‌డీ విద్యార్థి పవన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ గ్యాస్ బర్నర్ ఒక చిన్నదైన ఆవిష్కరణ కావచ్చు, కానీ అది గృహిణుల భద్రత, వంటసౌకర్యం, గ్యాస్ ఆదా వంటి అనేక ప్రయోజనాలను అందిస్తోంది. ఈ విధంగా నేటి యువ ఇంజినీర్లు పుస్తకాల పరిధి దాటి, సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను అందిస్తూ దేశాభివృద్ధికి తమ భాగస్వామ్యాన్ని అందిస్తున్నారు.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.

భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట.



సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి




పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

# మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!

గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?



**గుండెల్లో మంట అంటే ఏమిటి?**

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూం×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

**లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?**

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

**గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:**

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

**9 రోజుల తర్వాత మరణిస్తుందా?**

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

**బొద్దింకలపై ప్రయోగం:**

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

**బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.**

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

**శ్వాస లేకుండా 40 నిమిషాలు**

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

# కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్

### ఈ ఒక్క ఏరియాలోనే ఇల్లు కావాలంటున్న కొనుగోలుదారులు



భాగ్యనగరంలో స్థిరాస్తి రంగం ఎప్పుడూ ఒక కొత్త మలుపు తీసుకుంటూనే ఉంటుంది. ఒకప్పుడు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ఐటీ కంపెనీల రాకతో ఎలాగైతే ఊహించని రీతిలో అభివృద్ధి చెందాయో.. ఇప్పుడు సరిగ్గా అదే తరహా వృద్ధి ఉత్తర హైదరాబాద్' వైపు కనిపిస్తోంది. రియల్టీ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. రాబోయే కొద్ది ఏళ్లలోనే ఈ ప్రాంతం గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ స్థాయికి చేరుకోనుంది.గతంలో ఐటీ రంగం కేవలం పశ్చిమ హైదరాబాద్‌కే పరిమితమై ఉండేది. అయితే, నగరం నలువైపులా ఐటీని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కండ్లకోయలో భారీ ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేస్తోంది. సుమారు 6 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ పార్క్.. విస్తీర్ణంలో ప్రఖ్యాత సైబర్ టవర్స్ కంటే పెద్దదిగా ఉండబోతోంది. భవిష్యత్తులో ఇక్కడ దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టు ప్రకటనతోనే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా పుంజుకుంది.ఉత్తర హైదరాబాద్ అభివృద్ధికి రవాణా సౌకర్యాలు వెన్నెముకగా నిలుస్తున్నాయి:రహదారులు: హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారి ఈ ప్రాంతం గుండా వెళుతుంది. రద్దీని తగ్గించేందుకు సుచిత్ర నుండి కొంపల్లి వరకు సుమారు 10 కి.మీ మేర మూడు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు.రైల్వే & ఎంఎంటీఎస్: ముంబై, షిర్డీ వెళ్లే ప్రధాన రైలు మార్గంతో పాటు బొల్లారం, మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్ సదుపాయం ఉండటం ఉద్యోగులకు వరం.ప్రాముఖ్యత: ఇక్కడ జీనోమ్ వ్యాలీ, నల్సార్ వంటి అంతర్జాతీయ విద్యా, వైద్య సంస్థలు ఇప్పటికే కొలువుదీరాయి. ఇతర హైవేలతో పోలిస్తే ఇక్కడ ట్రాఫిక్ తక్కువగా ఉండటం వల్ల 30 నిమిషాల్లోనే నగరం నడిబొడ్డుకు చేరుకోవచ్చు.హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా.. హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా..అందుబాటులో ధరలు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ప్రస్తుతం ఖరీదైన పెట్టుబడి మార్కెట్లుగా మారాయి. సామాన్యులకు అక్కడ స్థలాలు కొనడం కష్టతరంగా మారింది. దీనికి భిన్నంగా ఉత్తర హైదరాబాద్‌లోని కొంపల్లి, మేడ్చల్ వైపు ధరలు అందుబాటులో ఉన్నాయి.అపార్ట్‌మెంట్లు: చదరపు అడుగుకు రూ.4,500 - రూ.5,000.గేటెడ్ కమ్యూనిటీ: చ.అ.కు రూ.5,500 - రూ.6,000.ఓపెన్ ప్లాట్లు: గజం ధర రూ.60,000 నుండి రూ.80,000 వరకు పలుకుతోంది.హాట్‌స్పాట్‌గా మారుతున్న ప్రాంతాలుప్రస్తుతం జీడిమెట్ల, దూలపల్లి, అల్వాల్, బొల్లారం, కొంపల్లి, కండ్లకోయ, శామీర్‌పేట మరియు మేడ్చల్ వంటి ప్రాంతాలు పెట్టుబడులకు కేంద్ర బిందువులుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి వంటి ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన వారు కూడా ఇక్కడ భూములను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాంతంలో భారీ విల్లా ప్రాజెక్టులు, ఆకాశహర్మ్యాలను నిర్మించడానికి భూములను సేకరిస్తున్నాయి.ఏదేమైనా అభివృద్ధిని ముందుగానే ఊహించి పెట్టుబడి పెట్టే వారికి ఉత్తర హైదరాబాద్ ఒక బంగారు అవకాశంలా కనిపిస్తోంది. పశ్చిమ హైదరాబాద్‌తో పోలిస్తే ఇక్కడ తక్కువ ధరకే మెరుగైన జీవన ప్రమాణాలు కలిగిన ఇళ్లు లభించే అవకాశం ఉండటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# భారత ఫారెక్స్ రిజ్వర్వులను దెబ్బతీసిన ఇరాన్ యుద్ధం

### భారీగా తగ్గిన బంగారం నిల్వలు..



పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ కేంద్రంగా సాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేస్తోంది. ముడి చమురు, సహజ వాయువు దిగుమతులపై అత్యధికంగా ఆధారపడే భారతదేశంపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. చమురు ధరల పెరుగుదల దేశీయంగా ద్రవ్యోల్బణాన్ని పెంచడమే కాకుండా.. భారత రూపాయి విలువపై, దేశ విదేశీ మారక నిల్వలపై ఊహించని ఒత్తిడిని తీసుకువచ్చింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. కేవలం ఒక్క నెల వ్యవధిలోనే భారతదేశ విదేశీ మారక నిల్వలు 728 బిలియన్ డాలర్ల నుండి 688 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంటే సుమారు 40 బిలియన్ డాలర్ల నిల్వలు హరించుకుపోయాయి. మార్చి 27, 2026తో ముగిసిన వారంలో దేశ మొత్తం నిల్వలు 10.288 బిలియన్ డాలర్లు తగ్గి 688.058 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీనికి ముందు వారంలో కూడా 11.413 బిలియన్ డాలర్ల తగ్గుదల నమోదు కావడం గమనార్హం. ఫిబ్రవరి 27, 2026 నాటికి 728.494 బిలియన్ డాలర్ల సర్వకాలిక గరిష్ఠ స్థాయిలో ఉన్న నిల్వలు.. యుద్ధం కారణంగా వరుసగా రెండు వారాల పాటు భారీ క్షీణతను చూశాయి.నిల్వల తగ్గుదలకు ప్రధాన కారణాలను చూసినట్లయితే.. భారత విదేశీ మారక నిల్వల్లోని వివిధ విభాగాలు ఈ కాలంలో ఒత్తిడికి లోనయ్యాయి. రిజర్వులలో అతిపెద్ద భాగమైన ఎఫ్.సి.ఏ 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరల హెచ్చుతగ్గుల వల్ల బంగారు నిల్వల విలువ కూడా వారం వ్యవధిలో 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లకు చేరింది. భారత కరెన్సీలో వీటి విలువ సుమారు ₹11.75 లక్షల కోట్లుగా ఉంది.ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరగడంతో డాలర్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇది రూపాయి విలువను పాతాళానికి నెట్టే ప్రమాదం ఉండటంతో, రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగింది. రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి ఆర్‌బిఐ తన వద్ద ఉన్న డాలర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించింది. ఈ వ్యూహాత్మక జోక్యం వల్లే తగ్గినప్పటికీ, రూపాయి విలువ స్థిరంగా ఉండగలిగింది. ఆర్‌బిఐ తీసుకున్న సత్వర చర్యల వల్ల రూపాయి రికార్డు స్థాయి నుండి తిరిగి కోలుకోవడం విశేషం.భారతదేశం తన చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల నుంచే పొందుతుంది. యుద్ధం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడితే, దిగుమతి బిల్లు పెరిగి కరెంట్ అకౌంట్ లోటు హెచ్చయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం మన వద్ద ఉన్న రూ. 65 లక్షల కోట్ల విలువైన విదేశీ మారక నిల్వలు దేశానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తున్నప్పటికీ, యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే ఈ నిల్వలు మరింత తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.క్లుప్తంగా చెప్పాలంటే ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన భౌగోళిక రాజకీయ అనిశ్చితి భారత ఆర్థిక పటిష్టతను పరీక్షిస్తోంది. ఆర్‌బిఐ తన వద్ద ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ రూపాయిని కాపాడుతున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడితేనే దేశ ఆర్థిక స్థితిగతులు తిరిగి గాడిలో పడే అవకాశం ఉంది.

# బెంగళూరులో తీవ్రమైన ఎల్‌పీజీ సంక్షోభం

### సగం గ్యాస్ స్టేషన్లు మూత..ఆటో డ్రైవర్లు విలవిల



బెంగళూరు నగరంలో ఆటో ఎల్‌పీజీ సంక్షోభం అత్యంత తీవ్ర స్థాయికి చేరుకుంది. నగరంలోని మొత్తం గ్యాస్ స్టేషన్లలో దాదాపు సగం మూతపడటంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ కొరత శుక్రవారం (ఏప్రిల్ 3, 2026) నాటికి మరింత ముదిరింది. నగరంలోని గ్యాస్ పంపుల వద్ద కిలోమీటర్ల కొద్దీ బారులు తీరిన ఆటో రిక్షాలు ఇప్పుడు సర్వసాధారణ దృశ్యంగా మారాయి.బెంగళూరులోని ప్రైవేట్ గ్యాస్ ఏజెన్సీల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. 'టోటల్ గ్యాస్' తన అన్ని అవుట్‌లెట్‌లను పూర్తిగా మూసివేసింది. ఇక 'సూర్య గ్యాస్', 'సూపర్ గ్యాస్' వంటి స్టేషన్లలో స్టాక్ మధ్యాహ్నం లోపే అయిపోతోంది. ప్రభుత్వ రంగ సంస్థలైన హిందుస్థాన్ పెట్రోలియం , భారత్ పెట్రోలియం కేంద్రాల వద్ద కూడా గ్యాస్ కోసం ఆటోలు 3 కిలోమీటర్ల మేర క్యూలో నిలబడుతున్నాయి. అయినప్పటికీ, గంటల తరబడి వేచి చూసిన డ్రైవర్లకు నిరాశే ఎదురవుతోంది. స్టాక్ లేదంటూ సిబ్బంది వారిని వెనక్కి పంపుతున్నారు.ఒక ప్రైవేట్ గ్యాస్ స్టేషన్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు రోజులుగా వారికి అసలు స్టాక్ అందలేదు. సాధారణంగా రోజుకు నాలుగు టన్నుల గ్యాస్ వచ్చే చోట, గత వారం అది రెండు టన్నులకు పడిపోయి, ఇప్పుడు సున్నాకు చేరింది. గ్యాస్ ధరలు కూడా గతంలో లీటరుకు రూ. 58 ఉండగా.. ఇప్పుడు అవి విపరీతంగా పెరగడం పెట్టుబడిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది.భారీగా పెరిగిన ఎల్‌పీజీ సిలిండర్ ధరలు..లబోదిబోమంటున్న వ్యాపారులు..ఎంత పెరిగిందంటే..భారీగా పెరిగిన ఎల్‌పీజీ సిలిండర్ ధరలు..లబోదిబోమంటున్న వ్యాపారులు..ఎంత పెరిగిందంటే..ఈ సంక్షోభం ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీస్తోంది. గ్యాస్ దొరుకుతుందనే ఆశతో తెల్లవారుజామున 5 గంటల నుంచే క్యూలో నిలబడుతున్నామని, కానీ మధ్యాహ్నం వరకు వేచి చూసినా ఫలితం ఉండటం లేదని వారు వాపోతున్నారు. కృష్ణస్వామి అనే డ్రైవర్ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం నింపుకున్న గ్యాస్‌తోనే నడుపుతున్నానని, ఇప్పుడు అది అయిపోవచ్చినందున ప్రయాణికులను తీసుకెళ్లడానికి భయం వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో డ్రైవర్ శరవణ మాట్లాడుతూ.. గంటల తరబడి వేచి ఉంటే కేవలం 5 లీటర్లు మాత్రమే ఇస్తున్నారని, అది కేవలం 40-50 కిలోమీటర్లకే వస్తుందని చెప్పారు.మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఎల్‌పీజీ సరఫరా గొలుసు దెబ్బతినడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రైవేట్ గ్యాస్ కంపెనీలు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వల్ల వాటిపై ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ కొరత వల్ల బెంగళూరు రోడ్లపై ఆటోల సంఖ్య తగ్గిపోయింది, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది ప్రయాణికులు ఎలక్ట్రిక్ ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, దీవఅస్త్రుశ్రీబతీబ లో అప్పులు చేసి ఆటోలు కొనుక్కున్న డ్రైవర్లు ఈఎంఐలు , ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని డ్రైవర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జీతం పెరిగినా చేతికి వచ్చే డబ్బు తగ్గుతుందా




### కొత్త టాక్స్ రూల్స్‌లో అసలు ట్విస్ట్ ఇదే!

సాధారణంగా ఉద్యోగంలో జీతం పెరిగితే ఎవరైనా సంతోషిస్తారు. కానీ మన దేశంలోని కొత్త ఆదాయపు పన్ను విధానం ప్రకారం, కొన్నిసార్లు స్వల్పంగా పెరిగిన జీతం మీ జేబుకు చిల్లు పెట్టవచ్చు. అంటే, మీకు పెరిగిన జీతం కంటే మీరు కట్టే పన్ను ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. దీనినే ట్యాక్స్ పరిభాషలో 'మార్జినల్ రిలీఫ్' సమస్య అంటారు. అసలు ఈ నిబంధన ఏమిటి? పెరిగిన జీతం వల్ల పన్ను భారం పెరగకుండా ఎలా జాగ్రత్త పడాలో ఇప్పుడు చూద్దాం.రెండు వేర్వేరు సందర్భాలు - షాకింగ్ నిజాలుఒక చిన్న ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. కొత్త ట్యాక్స్ విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రిబేట్ లభిస్తుంది.సందర్భం 1: ఒక వ్యక్తి వార్షిక ఆదాయం రూ.13.40 లక్షలు అనుకుందాం. స్టాండర్డ్ డిడక్షన్ రూ.75,000 పోగా, పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12.65 లక్షలు అవుతుంది. దీనిపై లెక్కల ప్రకారం రూ.69,750 పన్ను పడుతుంది. కానీ ఆదాయం రూ.12 లక్షల కంటే కేవలం రూ.65,000 మాత్రమే ఎక్కువగా ఉంది కాబట్టి, ప్రభుత్వం 'మార్జినల్ రిలీఫ్' ఇచ్చి పన్నును రూ.65,000 కి తగ్గిస్తుంది.సందర్భం 2: ఇప్పుడు అదే వ్యక్తి జీతం రూ.13.50 లక్షలకు పెరిగింది అనుకుందాం (కేవలం రూ.10,000 పెంపు). ఇప్పుడు ట్యాక్సబుల్ ఇన్కమ్ రూ.12.75 లక్షలు అవుతుంది. దీనిపై పన్ను రూ.71,250 పడుతుంది. ఇక్కడ మార్జినల్ రిలీఫ్ వర్తించదు.అంటే.. కేవలం రూ.10,000 జీతం పెరగడం వల్ల, ఆ వ్యక్తి అదనంగా రూ.6,250 పన్ను కట్టాల్సి వస్తోంది. అంటే పెరిగిన జీతంలో 60 శాతం పైగా పన్ను రూపంలోనే పోతుందన్నమాట!మార్జినల్ రిలీఫ్ ఎందుకు ఇస్తారుఒక వ్యక్తి ఆదాయం రూ.12,00,000 ఉంటే పన్ను సున్నా. అదే రూ.12,01,000 ఉంటే వేలల్లో పన్ను కట్టాల్సి వస్తే అది అన్యాయం అవుతుంది. అందుకే, పెరిగిన ఆదాయం కంటే పన్ను ఎక్కువగా ఉండకూడదని ప్రభుత్వం ఈ ఉపశమనాన్ని ఇస్తుంది. అయితే, ఇది ఒక నిర్దిష్ట పరిమితి వరకు మాత్రమే పనిచేస్తుంది. ఆ పరిమితి దాటిన వెంటనే పూర్తి పన్ను భారం పడుతుంది.పన్ను భారం తగ్గించుకోవడానికి చిట్కాలుకొత్త లో ఉన్నవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ అదనపు భారం నుంచి తప్పించుకోవచ్చు..స్టాండర్డ్ డిడక్షన్ వాడకం: రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్‌ను సరిగ్గా ఉపయోగించుకుని మీ ట్యాక్సబుల్ ఆదాయాన్ని తగ్గించుకోండి.బోనస్ ప్లానింగ్: ఒకవేళ మీ ఆదాయం ట్యాక్స్ కి దగ్గరగా ఉంటే, బోనస్‌లు లేదా ఇతర వేరియబుల్ పేమెంట్లను తదుపరి ఆర్థిక సంవత్సరానికి వాయిదా వేయడం గురించి ఆలోచించండి.పాత వర్సెస్ కొత్త విధానం: మీ పెట్టుబడులు, మినహాయింపులను బట్టి పాత పన్ను విధానం మేలో లేక కొత్తదో ముందే లెక్కించుకోండి.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్: ఆదాయం పెరిగినప్పుడు వచ్చే పన్ను చిక్కులను నివారించడానికి ట్యాక్స్ సేవింగ్ ఆప్షన్లను సరిగ్గా ఎంచుకోండి.జీతం పెరగడం ఎప్పుడూ శుభపరిణామమే, కానీ ఇలాంటి పన్ను మెలికలు తెలియనప్పుడు అది మనకు తెలియకుండానే ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, ట్యాక్స్ ప్లానింగ్ విషయంలో నిపుణుల సలహా తీసుకోవడం ఎప్పుడూ ఉత్తమం.

## జాబ్ పోయినా నాకు టెన్షన్ లేదు! ఎందుకంటే

### బెంగళూరు టెక్కీ వైరల్ పోస్ట్!



సాధారణంగా ఎవరికైనా ఉద్యోగం పోయిందంటే గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. కానీ, బెంగళూరుకు చెందిన ఒక ఐటీ ప్రొఫెషనల్ మాత్రం, "నా ఉద్యోగం పోయింది, నేను చాలా సంతోషంగా ఉన్నాను" అంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బెంగళూరు వంటి నగరాల్లో ఇల్లు కొనాలా? లేక అద్దెకు ఉండాలా? అనే సందిగ్ధంలో ఉన్నవారికి ఈయన అనుభవం ఒక పెద్ద కనువిప్పుగా మారింది. ఇంతకీ అసలేం జరిగిందంటే..ఈఎంఐ కంటే ఫ్లెక్సిబిలిటీ ముఖ్యం!ఆ టెక్కీ తన రెడ్డిట్ పోస్ట్ లో ఏం చెప్పాడంటే.. "గత ఏడాది నేను బెంగళూరులో ఒక 3 ఇల్లు కొనాలని వెతికాను. నా నెట్ వర్త్ చూసుకుంటే రూ. 2 కోట్ల విలువైన ఇంటిని సులభంగా కొనగలను. కానీ, నేను అప్పుడు మైగ్రేషన్ టీమ్ లో పని చేస్తున్నాను. రాబోయే 2 - 3 ఏళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఐటీ రంగంలో ఎలాంటి మార్పులు వస్తాయో నాకు ముందే తెలుసు. అందుకే ఆఫీస్ నుంచి గంట దూరం ప్రయాణం చేస్తూ భారీ ఈఎంఐలు కట్టడం కంటే, ఆఫీస్ దగ్గర్లోనే అద్దెకు ఉండాలని నిర్ణయించుకున్నాను. సరిగ్గా గత వారం నా ఉద్యోగం ఊడింది. ఇప్పుడు నా తలపై ఈఎంఐ ల భారం లేదు కాబట్టి, ప్రశాంతంగా నా తర్వాతి కెరీర్ గురించి ఆలోచించుకోగలుగుతున్నాను" అని చెప్పుకొచ్చాడు.బెంగళూరు రియల్ ఎస్టేట్ బుడగ పేలుతుందాఈ పోస్ట్ పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బెంగళూరులో 70-80 శాతం ఇళ్ల కొనుగోలుదారులు ఐటీ ఉద్యోగులే. సర్వీస్ బేస్డ్ కంపెనీల్లో ఉద్యోగ భద్రత తగ్గుతున్న ఈ తరుణంలో, భారీ అప్పులు చేసి ఇళ్లు కొనడం ఆత్మహత్యాసదృశ్యమని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ఒక యూజర్ అయితే, "గ్లోబల్ యుద్ధాలు, ప్రభావం, మార్కెట్ లో పెరుగుతున్న ఇళ్ల సరఫరా చూస్తుంటే.. ఇప్పుడు కొనడం కంటే మరో రెండేళ్లు వేచి చూడటమే మంచిది" అని కామెంట్ చేశారు. మరికొందరు బిల్డర్లు కావాలనే 'స్టాక్ అయిపోయింది' అని అబద్ధాలు చెబుతూ ధరలను పెంచుతున్నారని ఆరోపించారు.నిపుణులు ఏమంటున్నారుఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నగరాల్లో ఇల్లు కొనేవారు తమ ఆదాయంలో అధిక భాగం ఈఎంఐలకే కేటాయించడం వల్ల ఆర్థికంగా బలహీనపడుతున్నారు. ఉద్యోగం పోవడం లేదా అనారోగ్యం వంటి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు, భారీ అప్పులు ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని హెచ్చరిస్తున్నారు. బెంగళూరు లోని మౌలిక సదుపాయాలు, నీటి సమస్యలు చూస్తుంటే, కోట్లాది రూపాయలు పెట్టి ఇల్లు కొనడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.మొత్తానికి ఆ టెక్కీ చెప్పినట్లుగా.. భవిష్యత్తు అస్పష్టంగా ఉన్నప్పుడు భారీ ఆర్థిక బాధ్యతలు నెత్తిన వేసుకోకుండా, ప్రశాంతంగా ఉండటమే 'పీస్ ఆఫ్ మైండ్' అనిపిస్తోంది. ఈఎంఐ ల ఉచ్చులో పడకుండా ఉండటమే నేటి కాలంలో అసలైన సక్సెస్ అని ఐటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ఫ్లైట్ టికెట్స్ బుక్ చేస్తున్నారా

### సీట్ సెలెక్షన్ రూల్‌పై కేంద్రం సరికొత్త నిర్ణయం!





విమాన ప్రయాణం చేసే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక చేదు వార్త వినిపించింది. కేవలం మూడు వారాల క్రితం ప్రయాణికుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన ఒక కీలక నిబంధనను ఇప్పుడు ప్రభుత్వం అకస్మాత్తుగా రద్దు చేసింది. విమానాల్లో కనీసం 60 శాతం సీట్లను ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా ప్రయాణికులకు కేటాయించాలని గత నెలలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.అసలు ఆ రూల్ ఏమిటి సాధారణంగా మనం ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసుకున్నప్పుడు, వెబ్ చెక్-ఇన్ సమయంలో నచ్చిన సీటును ఎంచుకోవాలంటే విమానయాన సంస్థలు అదనపు బాదుడు మొదలుపెడతాయి. కిటికీ పక్కన సీటు కావాలన్నా లేదా ముందు వరుసలో కూర్చోవాలన్నా భారీగా వసూలు చేస్తాయి. ప్రస్తుతం కేవలం 5 నుంచి 15 శాతం సీట్లు మాత్రమే ఉచితంగా అందుబాటులో ఉంటున్నాయి. దీనిని అరికట్టడానికి, ప్రతి విమానంలో 60 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలని మార్చి 17న ప్రభుత్వం ఆదేశించింది. దీనివల్ల సామాన్య ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గుతుందని అందరూ భావించారు.వెనక్కి తగ్గడానికి కారణాలేంటిఈ నిబంధనను విమానయాన సంస్థలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇండిగో, ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్ వంటి సంస్థలు ఉన్న 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్లైన్స్' , ఆకాశ ఎయిర్ ప్రభుత్వానికి లేఖలు రాశాయి. సీట్ సెలెక్షన్ ఫీజును రద్దు చేస్తే, ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి బేస్ ఫ్లైట్ టికెట్ ధరలను పెంచాల్సి వస్తుందని వారు వాదించారు. విమాన ఇంధన ధరలు పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల విమాన రంగం ఇప్పటికే ఇబ్బందుల్లో ఉందని, ఇలాంటి నిర్ణయాలు మరింత భారం వేస్తాయని వారు వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం, ప్రస్తుతానికి ఈ ఉత్తర్వులను పక్కన పెడుతున్నట్లు స్పష్టం చేసింది.ప్రయాణికులకు ఊరటనిచ్చే అంశాలుఅయితే, 60 శాతం ఉచిత సీట్ల నిబంధనను రద్దు చేసినప్పటికీ, మార్చి 17 నాటి సర్క్యులర్‌లోని ఇతర అంశాలను మాత్రం ప్రభుత్వం కొనసాగిస్తోంది.కలిసి ప్రయాణించే వారికి ప్రాధాన్యత: ఒకే టికెట్ పై బుక్ చేసుకున్న కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు వీలైనంత వరకు పక్కపక్క సీట్లు కేటాయించాలని ఆదేశించింది.పారదర్శకత: క్రీడా సామాగ్రి, సంగీత పరికరాలు , పెంపుడు జంతువులను తీసుకెళ్లే విషయంలో స్పష్టమైన పాలసీలు ఉండాలని స్పష్టం చేసింది.ఛార్జీల వెల్లడి: సీట్ల కోసం వసూలు చేసే అదనపు ఛార్జీల వివరాలను బుకింగ్ సమయంలోనే స్పష్టంగా చూపాలని డిజిసిఎ ను కోరింది.మొత్తానికి విమాన ప్రయాణం చౌకగా మారుతుందని ఆశించిన సామాన్యులకు ఈ నిర్ణయం నిరాశ కలిగించే విషయమే. అయితే విమాన సంస్థల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది.




## ఉత్తమ నటుడిగా నాగ చైతన్య... రష్మికకు బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ×చీజూాలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది.తెలంగాణ పర్యాటకం హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# తప్పేముంది? సాకుగా చూపించొద్దు!



శ్రీలీల.. తక్కువకాలంలోనే ఎక్కువ గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోల సరసన సినిమాలు చేసింది. సన్నజాజి తీగలా ఉండే ఈ బ్యూటీ తన డ్యాన్స్ స్టెప్పులతో మరింత ట్రెండ్ అయింది. అయితే తాను నటించిన చాలా పాటలు పీరియడ్స్‌లో ఉండగానే చిత్రీకరణ జరిగాయంటోంది. తాజాగా ఓ ఈవెంట్‌లో శ్రీలీల మాట్లాడుతూ.. 'నేను చాలా పాటలకు డ్యాన్స్ చేశాను. అందులో హిట్ సాంగ్స్ అన్నీ దాదాపు నెలసరి సమయంలో చేసినవే! సమానత్వం కోరుకున్నప్పుడు మనం పీరియడ్స్‌ను సాకుగా చూపించకూడదని నా అభిప్రాయం.

**సాకుగా చూపించొద్దు**

మనం శారీరకంగా, మానసికంగా అన్నింటిని అధిగమించి ముందుకు సాగాలి. పురుషులతో సమానంగా అవకాశాలు, అధికారం, హక్కులు కోరుతున్నప్పుడు నెలసరి వంటి సమస్యలను సాకుగా చూపించి వెనక్కు తగ్గడం కరెక్ట్ కాదు. మనల్ని మనం ముందుకు నెట్టుకోవాలి' అని పేర్కొంది. అయితే ఆమె కామెంట్స్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నెలసరిలో అందరి పరిస్థితి ఒకేలా ఉండదని, దాన్ని ఎవరూ కావాలని సాకుగా చూపించరని కామెంట్లు చేస్తున్నారు.

డాక్టర్ చదివిన శ్రీలీలకు ఈ విషయం ఎందుకు అర్థం కావడం లేదని ప్రశ్నిస్తున్నారు. మరికొందరేమో.. పీరియడ్స్‌లో ఉన్నప్పుడు కూడా పనిచేసేవారు ఎంతమంది లేరు, ఆ ఉద్దేశంతోనే ధైర్యంగా ముందుకు వెళ్లాలని చెప్పిందే తప్ప.. తప్పుగా ఏం మాట్లాడిందని మరికొందరు శ్రీలీలను సమర్థిస్తున్నారు. ఇకపోతే శ్రీలీల చివరగా ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటించింది. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది.



## ఓటీటీలో 'ధురంధర్-2' ట్విస్ట్.. మరింత ఆలస్యం

రణవీర్ సింగ్- ఆదిత్య ధర్ కాంబినేషన్ మూవీ 'ధురంధర్-2'.. ఈ చిత్రం ఓటీటీ విడుదల గురించి సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. అనుకున్న తేదీకంటే మరింత ఆలస్యంగా స్ట్రీమింగ్‌కు రావచ్చని సమాచారం. హౌస్‌ఫుల్ థియేటర్స్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికే రూ. 1700 కోట్లకుపైగానే కలెక్షన్స్ రాబట్టినట్లు తెలుస్తోంది. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ మారిందని తెలిసింది. ఈ చిత్రం హక్కులు జియోహాట్‌స్టార్ సొంతం చేసుకున్నట్లు టాక్ ఉంది. సాధారణంగా బాలీవుడ్ చిత్రాలు 8వారాల థియేటర్ రన్ తర్వాతే ఓటీటీలో విడుదల చేస్తారు. ఈ క్రమంలో ధురంధర్-2 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ లెక్కన మే 20లోపు ఓటీటీలో విడుదల కావాల్సి ఉంది. అయితే, ఈసారి లెక్కలు మారిపోయాయని టాక్. ప్రస్తుతం కొనసాగుతున్న ఊహాగానాల ప్రకారం, ఈ చిత్రం ఓటీటీ విడుదల తేదీని జూన్ మొదటి వారానికి వాయిదా వేశారని తెలుస్తోంది. ఈ ఆలస్యానికి ప్రధాన కారణం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అని తెలుపుతున్నారు.



# 'విశ్వంభర' విడుదల తేదీ వైరల్

చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫ్యాంటసీ యాక్షన్ మూవీ 'విశ్వంభర'. విడుదల తేదీ గురించి నెట్టంట ఒక వార్త వైరల్ అవుతుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సుమారు రెండేళ్లుగా ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విమర్శలు రావడంతో చిత్ర నిర్మాతలు విఎఫ్ఎక్స్ (ఎఫీశ)పై ఎక్కువ సమయం కేటాయించడంతో విడుదల విషయంలో ఆలస్యమైంది. తాజా అంచనాల ప్రకారం విశ్వంభర చిత్రం 2026 జూలై 10న థియేటర్లలోకి రావచ్చన ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే సోషల్ మీడియాలో పలు తేదీలు ప్రచారంలో ఉండగా.. ఈ తేదీపైనే అందరి చూపు ఉంది. అయితే, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ చాలా ఆలస్యం అయినందున, విడుదల తేదీ ప్రకటనను వీడియో కంటెంట్‌తో చేస్తే మరింత బజ్ క్రియేట్ అవుతుందని ఆశిస్తున్నారు. ఆ విధంగా, కొత్త తేదీ ప్రేక్షకుల మనసుల్లో బలంగా నాటుకుపోతుందని చెప్పుకొస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో 'మన శంకరవరప్రసాద్‌గారు' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరంజీవి మరో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. వాల్తేరు వీరయ్య తర్వాత దర్శకుడు బాబీతో మరో సినిమాను పట్టాలెక్కించారు. త్వరలో షూటింగ్‌లో కూడా చిరు పాల్గొననున్నారు.

# సమయం ఇవ్వండి.. సౌత్ ఫ్యాన్స్‌కు కయదు లోహర్ రిక్వెస్ట్



డ్రాగన్ చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ అస్సామీ భామ కయాదు లోహర్. ఆ చిత్రం అనూహ్య విజయంతో ఈమె పేరు సినీ వర్గాల్లో మారుమోగింది. అంతే ఇతర భాషల్లోనూ అవకాశాలు రావడం మొదలెట్టాయి. మలయాళం, తెలుగు, కన్నడం, మరాఠి భాషల్లో నటిస్తున్నారు. ఈమె తెలుగులో నటించిన ఫంకీ చిత్రం ఇటీవల విడుదలైంది. ఆశించిన విజయాన్ని సాధించలేదు. ఇకపోతే మలయాళంలో నటించిన పళ్లిచటంబి చిత్రం త్వరలో తెరపైకి రానుంది. ఇలా పలు భాషల్లో చుట్టేస్తున్న కయదు లోహర్ ఇటీవల ఒక భేటీలో పేర్కొంటూ తమిళంలో స్పష్టంగా మాట్లాడటం లేదే అని అడుగుతున్నారనీ, ఇప్పుడే ఒక్కో భాషల్లో చిత్రాలు చేస్తున్నానని, అయితే తాను దక్షిణాదికి చెందిన అమ్మాయిని కాదని అన్నారు. అయినా తనవల్ల అయినంత వరకూ ఒక్కో భాషను నేర్చుకోవడానికి యత్నిస్తున్నానని అన్నారు. ఏ భాషలో నటించినా, ఆ భాషలో మాట్లాడటమే ముఖ్యం అన్నారు. అందుకే ఇతర భాషలను నేర్చుకోవడానికి నూరు శాతం ప్రయత్నిస్తున్నానని చెప్పారు. కొంచెం సమయం ఇవ్వండి తమిళం, తెలుగు, మలయాళం తదితర దక్షిణాది భాషల్లో సరళంగా మాట్లాడతానన్నారు. డ్రాగన్ చిత్రం తరువాత కోలీవుడ్‌లో వరుసగా నటించకపోవడానికి కారణం ఏమిటన్న ప్రశ్నకు తాను మంచి కథా చిత్రం కోసం ఎదురు చూస్తున్నానని, మంచి సక్సెస్‌ఫుల్ చిత్రంతో మళ్లీ వస్తానని చెప్పారు. డ్రాగన్ చిత్రంతో తమిళ ప్రేక్షకులు తనపై చూసిన ప్రేమాభిమానాలు చాలా ఎక్కువ అన్నారు. కాబట్టి వైవిధ్యభరిత కథా చిత్రాల్లో నటించి వారిని అలరించాలని కోరుకుంటున్నానన్నారు. కాగా తెలుగులో ఈ అమ్మడు నానికి జంటగా ది పారడైజ్ చిత్రంలో నటిస్తున్నారు. అదే విధంగా ఇంతకు ముందు తమిళంలో నటించిడానికి అంగీకరించిన ఇమ్మోర్టల్, ఇదయం మురుళి చిత్రాలు విడుదల కావలసి ఉంది. కాగా నటుడు శింబుకు జంటగా ఆయన 49వ చిత్రంలో నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనితో పాటు మరో మలయాళ చిత్రంలోనూ నటిస్తున్నారీ బ్యూటీ.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.